జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
ఆదివారం 14 సెప్టెంబర్ 2025 పేజీలు : 12

## అసత్య ప్రచారాన్ని ఆపాలి



- మంత్రి మంచి ఉద్దేశాన్ని చెడుగా వక్రీకరించిన ప్రతిపక్షాలు
- బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోద్దు గంగారెడ్డి
- బోథ్ రెవెన్యూ డివిజన్ ఏర్పాటు పక్క
- సోషల్ మీడియాలో కాకుండా ప్రతిపక్ష పార్టీలు అభివృద్ధికి కలిసి రావాలి

## సింగరేణి గురించి కవిత మాటలు దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉన్నాయి

సింగరేణి గురించి,తమ ప్రభుత్వం, యూనియన్ గురించి కవిత మాటలు దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉన్నాయని ఐఎన్టిపియుసి సెక్రెటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ బి . జనక ప్రసాద్ విమర్శించారు . హెచ్ఎంఎస్ గౌరవ అధ్యక్షురాలు కవిత సింగరేణిలో పెద్ద ఎత్తున అవినీతి జరుగుతోందని, కాంగ్రెస్ నేతలకు వాటా వెళ్తోందని కాంగ్రెస్ ప్రభుత్వం పై, ఐఎన్టియుసి పై చేసిన విమర్శలను ఆరోపణలను జనక్ ప్రసాద్ తీవ్రంగా ఖండించారు. మీరు టిఆర్ఎస్ పార్టీ అనుబంధ కార్మిక సంఘం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘానికి గౌరవాధ్యక్షురాలుగా, మీ యూనియన్ నాయకులు పది సంవత్సరాలు సింగరేణిని మోసం చేశారని ,వంచించారని, కార్మికుల రక్తాన్ని పీల్చారని దుయ్యబట్టారు.




# కలెక్టరేట్‌లో భయం భయం



అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవనంలో సిబ్బంది బిక్కు బిక్కు ముందు కాలం గ డుపుతున్నారు. కలెక్టరేట్ లోకి వెళ్లడానికి ప్రజలు, సిబ్బంది, తీవ్ర భయాందోళన వ్యక్తం చే స్తున్నారు. గత కొన్ని రోజులు గా జిల్లాలో కురుస్తున్న భారీ వ ర్షాల వల్ల పురాతన కలెక్టరేట్ భవనం తడిసి ముద్దయింది. దాదాపు 1940 ప్రాంతంలో అప్పటి నైజాం కాలంలో నిర్మిం చిన ఈ భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. ఇన్ని రోజులుగా అనేక గదులలో పెచ్చులూడుతూ వచ్చిన ఈ భవనం దశలవారీగా కూలీ దశకు చేరుకుంది. గత 11న కురిసిన భారీ వర్షానికి ఏ బ్లాక్ భవనం గది పూర్తిగా కూలింది. ఇది రాత్రి సమయంలో కూల డం వల్ల పెను ప్రమాదం తప్పిం ది. ఏ బ్లాక్ లో దాదాపు ప్రతి రోజు వంద మందికి పైగా ఉ ద్యోగులు పనిచేస్తున్నారు. ఆ భవనం పై కప్పు కూలే సమ యంలో అక్కడ ఎవరూ లేరు. కింద కూడా సిబ్బంది అప్పుడే విధులు నిర్వహించి ఇళ్ల లోకి వెళ్లి పోయారు. అక్కడ ఎవరు లేని సమయంలో ఆ భవనం ఒక్క సారిగా కుప్ప కూలడం తో పెను ప్రమాదం తప్పింది. ఆ భవనం కూలే సమయంలో పక్కనున్న కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో సమావేశం గదిలో ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ఇటీవల కు రిసిన భారీ వర్షాల వల్ల జరిగి న నష్టం పై సమీక్ష సమా వేశం నిర్వహిస్తున్నారు. సమావేశం ముగిసిన వెంటనే జిల్లా అధి కారులు, కలెక్టర్ రాజర్షి షా ఇ తర అధికారులు కూలిన ప్రదే శానికి వెళ్లి పరిశీలించారు. మ రుసటి రోజు ఉదయం ఘటన స్థలానికి నిపుణుల కమిటీ బృందం చేరుకుంది. భవనం స్థితిగతులను పరిశీలించారు. కలెక్టరేట్ లో ఉన్న వివిధ విభా గాలు అందులోనే కొనసా గించ డమా లేదా పూర్తిగా డిస్మెంటల్ చేయడమా అనేది పరిశీలన జ రిపారు.

# ఫోర్జరీ సంతకాలతో నకిలీ షూ రిటీలు తయారు చేసిన కేసు లో 8 మంది నిందితులు అరెస్ట్



నకిలీ షూరిటీ లో ప్రభుత్వ అ ధికారి సంతకాలు ఫోర్జరీ చేసి, దాక్యుమెంట్ల సృష్టించి వాటిని నిజమైనవని కోర్టులో సబ్మిట్ చేసిన నిందితులు

నకిలీ షూరిటీ లను ఉపయో గించిన, లబ్ధిపొందిన,బ్రోకరిజం చేసిన17 మంది పై ఆదిలాబా ద్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు

నకిలీ దాక్యుమెంట్లతో కోర్టును సైతం మోసం చేసిన నిందితు లు

నకిలీ షూరిటీ లను ఉపయో గించి కోర్టు ద్వారా కొందరు నిం దితులకు బెయిల్ వాహనాలు, సెల్ ఫోన్లు రిలీజ్

ప్రభుత్వ అధికారులు అపరిచి తులకు, నేరస్తులకు షూరిటీ లను ఇచ్చే ముందు జాగ్రత్తలు పాటించాలి

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 13, (ప్రజా జ్యోతి)** ఫోర్జరీ సంతకాలతో నకిలీ షూ రిటీలు తయారుచేసిన 8 మం ది పై కేసులు నమోదు చేసి, అ రెస్టు చేసినట్లు ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ఈ నకిలీ షూరిటీ లో ప్రభుత్వ అధికారి సంతకా లు కూడా ఫోర్జరీ చేసి దాక్యు మెంట్లు తయారు చేశారని, వా టిని నిజమైన పత్రాలు అని కోర్టులో సబ్మిట్ చేసి నిందితు లు కోర్టును కూడా మోసం చే శారని ఆయన పేర్కొన్నారు. నకిలీ షూరిటీలను ఉపయో గించిన, లబ్ధి పొందిన, బ్రోకరి జం చేసిన 17 మందిపై ఆది లాబాద్ టూ టౌన్ పోలీస్ స్టేష న్ లో కేసు నమోదు చేసినట్లు ఎస్పీ వివరించారు. నకిలీ డా క్యుమెంట్లతో కోర్టును సైతం నిందితులు మోసం చేశారని, ఈ నకిలీ షూరిటీలను ఉప యోగించి కోర్టు ద్వారా కొందరు నిందితులకు బెయిల్, వాహ నాలు, టెలిఫోన్లు రిలీజ్ చేయ డం జరిగిందని, ప్రభుత్వాధికా రులు, అపరిచితులకు, నేరస్తు లకు శ్యూర్యుటీలను ఇచ్చే ముందు జాగ్రత్తలు పాటించా లని ఆయన సూచించారు. త లమడుగు మండలం కోత్తూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి గీ రవేని రాహుల్ ఇచ్చిన ఫిర్యా దు మేరకు అదిలాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నంబర్ 498/2025, 318(4), 335, 337, 338, 336(2), 340, 257 తీ/షు% 3(5) బిఎన్ ఎ స్ కింద కేసు నమోదు చేశారు. ఫిర్యాదు వివరాల ప్రకారం అ భిలాష్ రెడ్డి (కారోబార్), స య్యద్ ఇర్ఫాన్ (బ్రోకర్) అనే వ్యక్తులు పంచాయతీ కార్య దర్శి సంతకాలను నకిలీగా సృ ష్టించి, నకిలీ గృహ విలువ ప త్రాలు, పన్ను రసీదులు తయా రు చేసి కోర్టులో నేరస్తులకు బె యిల్ కోసం, కోర్టు నుండి జప్తు చేయబడిన ప్రాపర్టీల రిలీజ్ కోసం స్యూరిటీ పత్రాలుగా స మర్పించినట్లు తేలింది. ఈ చ న్యాయస్థానాన్ని తప్పుదారి ప ట్టించే ప్రయత్నం చేయడం జరి గింది. ఈ సంఘటనపై శని వా రం స్థానిక పోలీసు ఏఆర్ హెడ్ క్వార్టర్స్ లో జిల్లా పోలీసు ము ఖ్య అధికారి అఖిల్ మహాజన్ ఐపీఎస్, స్పందిస్తూ ప్రభుత్వ పత్రాలను నకిలీ చేయడం, కోర్టును తప్పుదారి పట్టించే చ ర్యలు తీవ్రమైన నేరస్తులుగా ప రిగణించబడతాయని స్పష్టం చేశారు. ఇలాంటి నేరాలకు పా ల్పడిన వారిపై కఠినమైన చ ర్యలు తప్పనిసరిగా తీసుకుం టామని హెచ్చరించారు.జిల్లా ఎస్పీ అఖిల్ మహా జన్ పత్రా లను నకిలీ చేసే వారు, వాటిని ఉపయోగించి న్యాయస్థానాన్ని తప్పుదారి పట్టించే వారు ఎవ రైనా కఠినమైన శిక్షలకు గురవు తారని స్పష్టం చేశారు. ప్రజలు ఇలాంటి నకిలీ పనులపై అప్ర మత్తంగా ఉండి పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కేసు లో బ్రో కరు, కారోబార్ ఇద్దరు కలిసి వారి లబ్ధి స్వలాభం కై నకిలీ షూరిటీ పత్రాలను పంచా య తీ సెక్రటరీ పేరుపై తీసుకొని వాటిని ఉపయోగించి కోర్టు నం దు నిందితులకు షూరిటీలుగా ఇచ్చి, కోర్టు ఉత్తర్వుల ద్వారా జైలు నుండి బయటకు రావ డం లాంటి చర్యలను చేపట్ట డం జరిగిందని తెలిపారు. అదే విధంగా కోర్ట్ నందు పంచాయ తీ సెక్రెటరీ ధ్రువీకరించినట్టుగా ఉండేటువంటి నకిలీ ఆస్తి ప త్రాలను షూరిటీలుగా చూపి స్తూ, వాహనాలను సెల్ఫోన్లను కొన్ని ప్రాపర్టీలను రిలీజ్ చేయ డం జరిగిందని తెలిపారు. ప్ర భుత్వ అధికారులకు సూచన లు ఏమనగా తెలియని వారికి, పెద్ద పెద్ద నేరాలు చేసే వారికి, బ్రోకర్ల ద్వారా వచ్చే వారికి షూ రిటీలు ఇచ్చి మోసపోకుండా ఉండాలని, మీరూ షురూటీ ఇచిన నిందితులు పారిపోయి నట్లయితే మీనుండి డబ్బుల ను, ఆస్తిపత్రాలను జప్తు చేయ బడుతుందని, కట్టని యెడల ఆస్తుల స్వాధీనం లేదా చట్ట ప రమైన చర్యలు ఉంటాయని సూచనలు ఇచ్చారు.ఈ ఘట న లో నకిలీ షూరిటీల ద్వారా లబ్ధి పొందిన నిందితులపై కూ డా కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కా ర్యక్రమంలో ఆదిలాబాద్ డి ఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, టౌన్ ఇన్స్పెక్టర్ కె నాగరాజు, సిబ్బం ది తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ తో కంది భేటీ

ఆదిలాబాద్ సమస్యలపై సీఎం కు వినతి



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 13, (ప్రజా జ్యోతి)** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ ని యో జకవర్గ ఇన్ ఛార్జి కంది శ్రీ నివాసరెడ్డి శనివారం మధ్యా హ్నం భేటీ అయ్యారు. జూబ్లీ హిల్స్ లోని సీఎం నివాసంలో కలిసిన కంది శ్రీనివాసరెడ్డి ని యోజకవర్గ సమస్యలను సీ ఎం దృష్టికి తీసుకెళ్ళారు. ఆది లాబాద్ అభివృద్ధిపై తనకు ప్ర త్యేక విజన్ ఉందని, సాగు నీ రు, తాగునీరు, విద్య, వైద్య ప రంగా అన్నిరంగాల్లో ఆదిలాబా ద్ ను ముందుకు తీసుకెళ్ళే వి జన్ డాక్యుమెంట్ త్వరలో ప్రక టిస్తామని సీఎం ఈ సందర్భం గా చెప్పారు. స్థానిక ఎన్నికల్లో మంచి విజయాలు సాధించాల ని, ఆదిలాబాద్ జిల్లా పరిషత్ గెలవాలని ఈ సందర్భంగా సీ ఎం రేవంత్ రెడ్డి కందిని ఆదేశిం చారు. సిసిఐ తో పాటు స్థానిక అంశాలపై వినతులు సమర్పిం చగా, సానుకూలంగా స్పందిం చారు. త్వరలో తాను ఆదిలా బాద్ జిల్లా పర్యటనకు వస్తా నని సీఎం చెప్పినట్లు కంది వివరించారు.

## ఆదిలాబాద్ జిల్లా యూత్ కాం గ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డి నేటర్ గా శ్రీకర్ గౌడ్



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 13, (ప్రజా జ్యోతి)** గాంధీ భవన్ లో శనివారం జ రిగిన తెలంగాణా రాష్ట్ర యూ త్ కాంగ్రెస్ విస్తృత స్థాయి స మావేశం లో రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి, రాష్ట్ర ఇంచార్జి ఖాలీద్, కో ఇంచార్జిలు రోషిణి జైస్వాల్ , భవ్య ఆదిలాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ కో ఆర్డి నేటర్ గా శ్రీకర్ గౌడ్ కి నియా మక పత్రాన్ని అందించారు. పా ర్టీ బలోపేతానికి కృషి చేయా లని సూచించారు.అనంతరం శ్రీకర్ గౌడ్ మాట్లాడుతూ బిఆర్ ఎస్ పార్టీ ప్రజల నమ్మకాన్ని కో ల్పోయిందన్నారు. దీనికి నిద ర్శనం గత ఎంపీ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీకి గుండు సున్నా రావడం అన్నారు. కాంగ్రెస్ ప్ర భుత్వం ఆర్థిక వ్యవస్థను మెరు గు పరుచుకుంటేనే అనేక సంక్షే మ కార్య క్రమాలతో రైతు కు పెద్ద పీట వేస్తూ ముందుకు వె ళుతుందన్నారు. గత సర్కార్ ఇచ్చిన హామీలు నెరవేర్చలేకే ప్రజలు కాంగ్రెస్ కి అవకాశం ఇ చ్చారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యావంతులైన యువత రే వంత్ సర్కార్ కి జై కొడుతూ కాంగ్రెస్ పార్టీ లో జాయిన్ అవు తున్నారన్నారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర జనరల్ సెక్రెటరీ శాంతన్, ఆదిలాబాద్ జిల్లా అ ధ్యక్షులు సాయిచరణ్ గౌడ్, బో థ్ అసెంబ్లీ యూత్ అధ్యక్షులు పోతారెడ్డి, ఆదిలాబాద్ అసెం బ్లీ యూత్ అధ్యక్షులు నాంవేద్ పాల్గొన్నారు.

## సార్లూ....ఈ చెట్టును తొలగిం చ రూ.....



**కడెం, సెప్టెంబర్13(ప్రజా జ్యోతి):** మండలంలోని మల్లన్నపేట నుండి లింగాపూర్ గ్రామంలోని కి వెళ్లే దారిలో ఒక చెట్టు పూర్తి గా ఎండిపోయింది. ఇప్పుడు పడుతున్న భారీ వర్షాలకు వి రిగిపడే ప్రమాదం ఉంది. ఈ చెట్టు వల్ల ఎప్పుడు, ఏ ప్రమా దం ముంచు కొస్తుందో నని ప్ర జలు తీవ్ర భయాందోళనలు చెందుతూనే ఉన్నారు. ఈ ర హదారి వెంట బైక్ పైన కానీ, ఆటో లో వెళ్లే ప్రజలు, ప్రయా ణీకులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. వారి పైన ఈ చెట్టు పడిపోతే పెను ప్రమాదం జరిగే అవకాశం ఉందని, పం చాయతీ అధికారులు వెంటనే దాన్ని తొలగించి, ప్రమాదాలు జరగకుండా చూడాలని పలు వురు కోరుతున్నారు.

# ప్రతినెల పౌర హక్కుల దినోత్సవం నిర్వహించక .... ప్రజల్లో అవగాహన లోపం.

ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్, మానిటరింగ జిల్లా కమిటీ సభ్యులు...



**వాంకిడి, సెప్టెంబర్13( ప్రజా జ్యోతి)** ప్రతినెల నిర్వహించే పౌర హక్కుల దినోత్సవాన్ని స్థానిక అధికారులు పకడ్బందీగా నిర్వహించకపోవడమే బుసలు కొడుతున్న కులరక్కసికి కారణమని ఆసిఫాబాద్ జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు వాపోయారు. శనివారం చిన్న బెండార అంగన్వాడి టీచర్ ఇగరపు లక్ష్మి పట్ల గత ఐదు సంవత్సరాలుగా జరుగుతున్నా కుల వివక్షతపై వారు మాట్లాడారు. జిల్లా కలెక్టర్,ఎస్పీ లు ప్రతి నెల పౌర హక్కుల దినోత్సవాన్ని అంటరానితనం నేటికి నెలకొన్న గ్రామాలలో పకడ్బందీగా నిర్వహించాలని చెబుతున్నప్పటికీ స్థానిక అధికారులు సక్రమంగా స్పందించి నిర్వహించక పోవడమే నని వారు తెలిపారు.దీనిని బట్టి చూస్తే ప్రజలకు అవగాహన కల్పించడంలో స్థానిక అధికారులు పూర్తిగా విఫలం అవుతున్నారని చెప్పడానికి మంచి ఉదాహరణ అని,చిన్న బెండారలో విధులు నిర్వహిస్తున్న ఒక ప్రభుత్వ ఉద్యోగిపై గత ఐదు సంవత్సరాలుగా నెలకొన్న కుల వివక్ష మంచి ఉదాహరణ అవుతుందని వారు పేర్కొన్నారు. మండల అధికారులు ఉన్నత అధికారులు ఆదేశించినట్లు పౌర హక్కుల దినాన్ని పకడ్బందీగా ఏర్పాటు చేసి అట్రాసిటీ చట్టాలను అవగాహన కల్పిస్తే ఈ రకమైన వివక్షత దూరం అవుతుందని వారన్నారు. అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులను, కమిటీ సభ్యులను ఆహ్వానించకుండా తూతూ మంత్రంగా పౌర హక్కుల దినాన్ని నిర్వహించడం మే దీనికి కారణమని వారన్నారు. చట్టాలపై అవగాహన లేని నిరక్షరాస్యులు మాత్రమే కుల వివక్ష చూపుతున్నారని, అలాంటి వారికి రెవిన్యూ పోలీస్ అధికారులు ప్రజాప్రతినిధులు కమిటీ సభ్యులు కలిసి అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారి పేర్కొన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మండల స్థాయి అధికారుల చేత జిల్లాలోని అన్ని మండలాల్లో ప్రతినెల నిర్వహించే పౌర హక్కుల దినాన్ని పకడ్బందీగా నిర్వహించేలాగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రేగుంట కేశవరావు, అశోక్ మహల్కార్, గోపాల్ నాయక్, ఇగరపు గణేష్, శ్యామ్ రావు దొండుజి, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మో గోరం కన్నీళ్లే మిగిలే ఆ కుటుంబానికి

ఒకేసారి ఒకేరోజు నలుగురు మృతి తీవ్ర విషాదఛాయలు



**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి):** మృత్యువు ఎప్పుడు ఎలా వస్తుందో ఏ రూపంలో వస్తుందో తెలియదు. ఇప్పుడే ఉన్న వ్యక్తి అప్పుడే మాయం కావొచ్చు ఇప్పుడే మాట్లాడిన వ్యక్తి మరుక్షణమే ఆ గొంతు మూగ పోవచ్చు మనుషులను పుట్టించిన బ్రహ్మ మనుషుల చావు బతుకులు మాత్రం నిమిషాల్లోనే అవి ఏ నిమిషాల్లోనూ ముగింపు కావొచ్చు అన్న విదంగా తలరాతలు రాసాడు. జన్మనిచ్చిన తల్లిదండ్రులకంటే బిడ్డలే కనుముస్తుంటే జన్మనిచ్చిన నవమాసాలు మోసిన ఆ పేగు బంధాలు తల్లడిల్లు పోతున్నాయి. గుండెలపై పెంచుకున్న నాన్న చిన్న కష్టాలు వచ్చిన తట్టుకోలేని నాన్న ఇప్పుడు ఆ గుండెల పై పెంచిన బిడ్డ ఈ లోకంలో లేడని తెలిస్తే ఆ గుండె ఏమవునో కన్న బిడ్డలే ముందే తల్లిదండ్రులు మరణిస్తే ఆ బిడ్డల హృదయం బరువై నేలపై రాలి అమ్మానాన్న లెఅంటూ అల్లడిపోతారు. అలాంటి ప్రేమాను రాగాలను దూరం చేసే ఈ చావు బతుకుల మద్యలో జీవిస్తున్న మనుషులకు ఆస్తిపాస్తులతో సగం కుటుంబానికి దూరం కక్షలు పెట్టుకుని చంపుకుని చనిపోతున్నారు. ఎప్పుడు పోతామో తెలియదు ఎప్పుడు ఎలాంటి పరిస్థితుల్లో ఉంటామో తెలియదు. గర్వాన్ని అహంకారాన్ని విడి ఉన్నంత కాలం వరకు అందరితో ఈ లోకంలో మానవత్వంతో ఉందాం. చావు వచ్చేలోపు వస్తే స్మశాన వాటికి సమాధి సైతం కన్నీళ్లు పెట్టుకునే స్థాయిలో పేరుని తెచుకుందాం. కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం కేంద్రంలో ప్రమాద ఘటన స్థంభవించింది. కలకలం రేపుతోంది. తీవ్ర ప్రమాదవశాత్తు వాగులో పడి తల్లితోపాటు ముగ్గురు చిన్నారులు మృతి చెందిన సంఘటన అని స్థానికులను కన్నీళ్లు తెప్పిస్తుందని వారు తెలిపారు. మృతి చెందిన వారిపై కుటుంబ సభ్యులు, బంధువులు పడి రోధిస్తున్నా దృశ్యాలు హృదయాలను కదిలిస్తుంది.ఇది ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలో శనివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని దాబా గ్రామానికి చెందిన నిర్మలబాయి (35),శశికళ (8),గణేష్ (12),మహేశ్వరి (13) సమీపంలోని ఊరి వాగులో బట్టలు, యూరియా బస్తాలు కడగడానికి,బట్టలను ఉతక డానికి ముగ్గురు పిల్లలతో వెళ్ళిందని, దీంతో ఆమె చిన్న కూతురు వాగులో కొట్టుకో పొగ ఆమెను కాపాడటానికి తల్లి వెళ్ళిందని,దీంతో మరో చిన్నారులు కూడా వాగులో గల్లంతయ్యారన్నారు. తల్లితో పాటు ముగ్గురు చిన్నారులు మృతి చెందారు. మృతి చెందిన వారిలో బంధువుల పిల్లలు ఉన్నట్లు సమాచారం. దీంతో గ్రామంలో తీవ్రస్థాయిలో విషాదఛాయలు అలుముకున్నాయి. నలుగురు ఒకేసారి ఒకేరోజు మృతిచెందడంతో గ్రామస్తులు, స్థానికులు బయన్దోళనలు గురవుతున్నారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని ఘటనకు సంబంధించిన కేసుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఘటనకు పూర్తిస్థాయిలో పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. అయితే ఈ ఘటన అంతుచిక్కని రహస్యంగా కనిపిస్తోందని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ ఘటన జిల్లా వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. మండలంలో,జిల్లాలో చక్కర్లు కొడుతోంది. దీనిపై పోలీసుల దర్యాప్తులో పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.కాగ స్థానిక ఎస్సై ఫోన్ నంబర్ కి వాట్సాప్ సమాచారాన్ని కోరగా ఆయన స్పందించలేదు ఘటన ప్రమాదంలో బిజీగా ఉన్నాడేమోనని ఇది సైతం తెలియాల్సి ఉంది.పోలీసులు వివరాలు తెలిపేలోపే ఘటన సోషల్ మీడియాలలో చక్కర్లు కొట్టింది.

## 28 వ వార్డ్ లక్ష్మి నగర్ కాలనీ లో విద్యుత్ సర్వీస్ కేబుల్ లైను కిందికి జారి ప్రమాదకరం ఉన్నది



**మంచిర్యాల 13,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని 28 వ వార్డ్ లక్ష్మి నగర్ కాలనీ లో రోడ్ నంబర్ 4/1 లో ఉన్న ప్రభుత్వ విద్యుత్ సర్వీస్ కేబుల్ ఆ లైనులో కిందికి జారి ప్రమాదకరం గా ఉన్నదని, 4 సర్వీస్ కేబుల్స్ ను ప్రభుత్వ విద్యుత్ డిపార్ట్మెంట్ అధికారులు వెంటనే స్పందించి ఆ యొక్క లైను లో కిందికి జారిన వైర్ లను వెంటనే సరి చేయాలని మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు , సీనియర్ సిటిజెన్ ,లక్ష్మి నగర్ కాలనీ , గజెల్లి వెంకటయ్య కోరారు . వెంటనే సరి చేయని యెడల కిందికి జారిన సర్వీస్ వైర్ ల వల్ల ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే పూర్తి బాధ్యత ఈ ఏరియా కు సంబంధించిన విద్యుత్ అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని ఈ విషయం పై సంబధిత విద్యుత్ అధికారులకు పిర్యాదు చేసిన పట్టించుకోక పోవడం భాద్యతారహితం అని అన్నారు .

## కోల్ ఇండియాలో ఈనెల 22 న పెర్ఫార్మన్స్ లింక్డ్ రివార్డ్ (పిఎల్ఆర్ ) బోనస్ పై సమావేశం

హాజరు కానున్న జాతీయ సంఘాల నాయకులు ,బొగ్గు సంస్థల అధికారులు



**మంచిర్యాల 13,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):** బొగ్గు గని కార్మికులకు 2025 సంవత్సరానికి సంబదించిన పెర్ఫార్మన్స్ లింక్డ్ రివార్డ్ (పిఎల్ఆర్ ) బోనస్ (సింగరేణిలో దీపావళి బోనస్ అంటారు ) ను నిర్ణయించడానికి ఈనెల అనగా సెప్టెంబర్ 22న ఢిల్లీలో కమిటీ సమావేశము కానునట్లు కోల్ ఇండియా లిమిటెడ్ చైర్మెన్ (సిఐఎల్) , ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఎచ్ అర అండ్ మరియు ఐ ఆర్ గౌతమ్ బెనర్జీ తాజాగా సర్క్యులర్ జారీ చేశారు. ఈ సమావేశంలో కమిటీ చైర్మన్ కమ్ ఎంసిఎల్- సిఎండి ఉదయ్ కోల్, కోల్ ఇండియా లిమిటెడ్ డైరెక్టర్ ఎచ్ ఆర్ వినయ్ రంజన్, కోల్ ఇండియా లిమిటెడ్ , అన్ని అనుబంధ యూనిట్ల డైరెక్టర్లు ఎచ్ ఆర్ లు , సింగరేణి డైరెక్టర్ పి అండ్ ఈ జి గౌతమ్ పోట్రు,ఐఎఎస్ , అలాగే యూనియన్ల తరపున సుధీర్ ఘుర్డే, సుజిత్ సింగ్ (బిఎంఎస్ ) నుంచి , శివకుమార్ యాదవ్, శివకాంత్ పాండే (ఎచ్ఎంఎస్ ) నుంచి , రామేంద్ర కుమార్ (ఎఐటియుసి) నుంచి , డి డి రామానందన్ (సిఐటియు) నుంచి , ప్రత్యామ్నాయ సభ్యులు టి ఎస్ పవన్ కుమార్ (బిఎంఎస్ ) నుంచి , రియాజ్ అహ్మద్ (ఎచ్ఎంఎస్) నుంచి , హరిద్వార్ సింగ్ (ఎఐటియుసి), మరియు సిఐటియు నుంచి ఆర్ పి సింగ్ లు పాల్గొంటున్నారు . కార్మికులు ఇచ్చిన బలంతో కార్మిక సంఘాల ఐక్యతతో గత ఏడాది 93,750 బోనస్ ఇవ్వడం జరిగిందని, ఈసారి కూడా అన్ని కార్మిక సంఘాలను కలుపుకుని ఐక్యతతో గత ఎదాసి కన్నా ఎక్కువగా పెంచడానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా బిఎంఎస్ సేనియర్ నాయకుడు పులి రాజిరెడ్డి , సిఐటియు వేజ్ బోర్డ్ మెంబర్, మందా నరసింహారావు , ఏఐసిడబ్లుఎఫ్ జాతీయ కార్యదర్శి అల్లి రాజేందర్ లు వేరు వేరు ప్రకటనల ద్వారా తమ ధీమా వ్యక్తం చేశారు .

# హెచ్ఎంఎస్, జాగృతి లది కొత్త కాంబినేషన్ ... అదే విన్నింగ్ కాంబినేషన్ కాబోతుంది



ప్రతి కాంట్రాక్ట్ లో 25 శాతం అవినీతి జరుగుతోంది, 10 శాతం వాటా కాంగ్రెస్ పెద్దలకు వెళ్తోంది

సింగరేణిలో అవినీతిపై సీబీఐకి కంప్లైంట్ చేస్తాము

కాంగ్రెస్ అంటేనే కరెప్షన్ పార్టీ...రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సింగరేణిలో అవినీతి రాజ్యమేలుతోంది

హెచ్ఎంఎస్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన ఆరోపణలు, విమర్శలు

**మంచిర్యాల 13,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):** హెచ్ఎంఎస్ గౌరవ అధ్యక్షురాలుగా ఎంపికైన కల్వకుంట్ల కవిత సింగరేణి పై, కాంగ్రెస్ ప్రభుత్వం ,పెద్దలపై సంచలన ఆరోపణలు, విమర్శలు చేశారు . ఇప్పుడు అవి దుమారం లేపుతున్నాయి .బంజారాహిల్స్ లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో హెచ్ఎంఎస్ సింగరేణి జాగృతి సంయుక్త సమావేశం (ఏబీ సింగరేణి మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ కేంద్ర కార్యవర్గ సమావేశం) ను నిర్వహించారు ఇటీవల హెచ్ఎంఎస్ గౌరవ అధ్యక్షురాలిగా ఎన్నికైన కల్వకుంట్ల కవితను ఈ సందర్భంగా ఘనంగా హెచ్ఎంఎస్, సింగరేణి జాగృతి నాయకులు సత్కరించారు .ఈ సందర్భంగా మాట్లాడిన కవిత మాట్లాడిన మాటలు సంచలనంగా మారడమే కాకుండా పెద్ద దుమారాన్ని లేపుతున్నాయి . సింగరేణిలో అవినీతిపై సీబీఐకి కంప్లైంట్ చేస్తామని కల్వకుంట్ల కవిత ప్రకటించారు . రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సింగరేణిలో అవినీతి రాజ్యమేలుతోందని, రాబోయే సింగరేణి ఎన్నికల్లో హెచ్ఎంఎస్ జెండా ఎగురబోతోందని, అవినీతిని కట్టడి చేయకుంటే సింగరేణి భవన్ ను ముట్టడిస్తా మన్నారు . కాంగ్రెస్ అంటేనే కరెప్షన్ పార్టీ అని , సింగరేణిలో తీవ్రమైన అవినీతికి పాల్పడుతున్నారని, సింగరేణిలో అవినీతిని ఎట్టిపరిస్థితుల్లో అంగీకరించమన్నారు . అవినీతిపై చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం, సీఎంలను డిమాండ్ చేస్తున్నామని, ప్రభుత్వం స్పందించకుంటే సీబీఐకి, కేంద్ర దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదు చేస్తామన్నారు . సింగరేణిలో జరుగుతోన్న అవినీతికి వ్యతిరేకంగా హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో సింగరేణి భవన్ ను ముట్టడిస్తామని, త్వరలోనే జరగబోయే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో కార్మికుల విశ్వాసం పొంది హెచ్ఎంఎస్ గెలుస్తుందని ధీమాగా ఉంటూ హెచ్ఎంఎస్ లో గౌరవాధ్యక్షురాలిగా తనను ఎన్నుకున్నారున్నారు . మీరిచ్చిన గౌరవాన్ని కాపాడుకుంటూ కార్మికుల బాగు కోసం పనిచేస్తానని హామీ ఇస్తున్నానని అన్నారు . టీబీజీకేఎస్ (బిఆర్ఎస్ పార్టీ అనుబంధ కార్మిక సంఘం) సంఘం 2023 లో సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో పోటీనే చేయలేదని, ఇక గుర్తింపు సంఘం అనుకుంటున్న వాళ్లు వాపును చూసి బలుపు అనుకుంటున్నారని, నిజానికి సింగరేణి ఎన్నికల్లో వాళ్లకు గెలిచే అంత సీన్ లేదన్నారు . అప్పుడు ఉన్న పొలిటికల్ సిచ్యువేషన్ కారణంగా ఆ పరిస్థితి వచ్చింది సింగరేణిలో ఇప్పుడున్న ఎర్రజెండా కాకుండా మరొక జెండా ముందుకు రాబోతోందని అదే హెచ్ఎంఎస్, జాగృతి సంస్థల జండా అని అన్నారు . మొత్తం 40 వేల మంది సింగరేణి కార్మికుల కోసం పనిచేస్తామని , కార్మిక చట్టాలన్నీ అమలయ్యేలా పోరాటం చేద్దామని గతంలో కేసీఆర్ చెప్పారనే టీబీజీకేఎస్ కు ఓటు వేశారని, సంఘం గౌరవ అధ్యక్షురాలిగా నేను కార్మికుల సమస్యలపై స్టడీ చేసి కేసీఆర్ తో మాట్లాడి వాటిని పరిష్కరించానని, కేసీఆర్ ఇప్పుడు అధికారంలో లేరని, సింగరేణిలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఇప్పుడున్న టీబీజీకేఎస్ నాయకులు ఎందుకు పోరాటం చేయటం లేదో కార్మికులకు, తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు . ప్రతిక్షణం కార్మికుల కోసం ఫీల్డ్ లో ఉండి పనిచేసే వారే కార్మిక సంఘం గెలుస్తారని, టీబీజీకేఎస్ నాయకులు అవినీతి చేయొద్దని గతంలో నేను ఎన్నోసార్లు చెప్పానని, అయినా నాయకులు స్వార్థంతో అవినీతి చేశారని, కార్మిక సంఘాల్లో యువతను ప్రోత్సహించాలని కోరినా పట్టించుకోలేదని, సింగరేణి కార్మికులకు పైసా ఖర్చు లేకుండా వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని, దీని మీద టీజీబీకేఎస్ నాయకులు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశించారు . నిన్నటి దాకా దాంట్లో ఉన్న సంఘంపైనే తన విమర్శలు ఏంటనీ కొందరు అనవచ్చని, కానీ అక్కడ జరిగిన పరిస్థితులపై కచ్చితంగా మాట్లాడాల్సిన అవసరముందని, కేసీఆర్ సింగరేణి సంస్థను కన్నబిడ్డలా చూసుకున్నారని, వారి మార్గంలోనే హెచ్ఎంఎస్ కూడా పనిచేస్తుందన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వానికి, వారి తీరుకు వ్యతిరేకంగా కొట్లాడుదామని, సింగరేణి లో వారసత్వ ఉద్యోగాలను తగ్గించేందుకు కొత్త క్రైటీరియా పెడుతున్నారని, పదో తరగతి పాస్ కాలేదంటూ 470 అప్లికేషన్స్ ఆపేశారని, చదువుతో సంబంధం లేకుండా వారసత్వ ఉద్యోగాలను నియమించాలన్నారు . రాష్ట్రంలో ఉన్న మైన్స్, మినరల్స్ ను వినియోగించుకొని ప్రభుత్వం కొత్త ఉద్యోగాలు సృష్టించాలని, సింగరేణి ప్రాంత ప్రజలకు దక్కాల్సిన నిధులను దారి మళ్లిస్తున్నారని, లాభాల్లో ఉన్న సింగరేణి సంస్థకు కాంగ్రెస్ ప్రభుత్వం 42 వేల కోట్ల బకాయిలు పెట్టి నష్టాల్లోకి నెట్టేస్తోందన్నారు . ఇలా చేస్తే సంస్థ భవిష్యత్ ఏం కావాలని, గతంలో సింగరేణి కార్మికుల రిటైర్మెంట్ వయోపరిమితి పెంచుకోలేకపోయామని, దానికి పరిష్కారంతో పాటు మెడికల్ బోర్డు తెచ్చుకునేందుకు పోరాటం చేద్దామన్నారు . సింగరేణి లో పనిచేయటమంటేనే ఎంతో రిస్క్ తో కూడుకున్నదని, ఎన్ని జాగ్రత్తలు తీసుకున్న సరే వారికి పూర్తి స్థాయిలో భద్రత ఉండదని, సంస్థలో డిపెండెంట్ ఎంప్లాయిమెంట్ విధానం కొనసాగాలని, కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ను మనుషులే కాదన్నట్లుగా చూస్తున్నారని, గతంలో నేను వారికి మినిమమ్ వేజెస్ వచ్చేలా కృషి చేశానని కవిత తెలిపారు సింగరేణి ఎన్నికల్లో గెలవబోయేది మనమే అని, మహిళ కార్మికుల సంక్షేమం, వారి వసతుల కోసం కూడా పోరాటం చేద్దామని , హెచ్ఎంఎస్ లో సభ్యత్వాలు పెంచాలని, ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ కూడా పెట్టుకుందామని, హెచ్ఎంఎస్, జాగృతి రెండు కళ్లలా పనిచేస్తాయని హెచ్ఎంఎస్ గౌరవ అధ్యక్షురాలుగా కల్వకుంట్ల కవిత పలు విషయాలను వెల్లడించారు .కాగా కవిత చేసిన ఆరోపణలు, విమర్శలపై కాంగ్రెస్ పార్టీ,అనుబంధ కార్మిక సంఘం,సింగరేణి లో గెలిచిన ప్రాతినిధ్య సంఘం ఐఎన్టియుసి నాయకులు , అలాగే బిఆర్ఎస్ పార్టీ , అనుబంధ కార్మిక సంఘం తెలంగాణా బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు ఎలా స్పందిస్తారో చూడాలి మరి .

## తెరుచుకొన్నున్న మద్దిమాడ గేటు

**కాసిపేట సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి)** కాసిపేట మండలం లోని మద్దిమాడ (దేవాపూర్) గ్రామ పంచాయతీ ప్రజలు గత ఆరు సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య ఊరి గేటు ను కంపెనీ మూసివేయడం గత ఆరు సంవత్సరాలుగా కంపెనీ యాజమాన్యం మద్ది మడ గేటు ను మూసివేసింది, ఈ విషయమై శనివారం కార్మిక సంఘం అధ్యక్షులు కొక్కిరాల సత్యపాల్ రావు కంపెనీ యాజమాన్యం తో చర్చించి గేటు తెరిపించడం జరిగింది గత ఆరు సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న సమస్య పరిష్కారం కావడంతో స్థానిక ప్రజలు అధ్యక్షులు సత్యపాల్ రావు కి ధన్యవాదాలు తెలిపారు

## మాజీ వైస్ ఎంపీపీ విక్రంరావును పరామర్శించిన మంత్రి వివేక్



**కాసిపేట, సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి)** మంచిర్యాల జిల్లా కాసిపేట మండల మాజీ వైస్ ఎంపీపీ పూస్కూరి విక్రం రావును గనులు, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి పరామర్శించారు. మాజీ వైస్ ఎంపీపీ పూస్కూరి విక్రం రావు నానమ్మ విజయ లక్ష్మీ ఇటీవల మృతి చెందగా కాసిపేట మండల కేంద్రంలో విక్రం రావు ఇంటికి వెళ్లి వారి నానమ్మ చిత్రపటానికి మంత్రి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మంత్రి వెంట స్థానిక నేతలు ఏనుగు తిరుపతి రెడ్డి, అట్టెపల్లి శ్రీనివాస్, నామసాని రాజు, భారతాని సతీష్, రవీందర్ రావు, నస్పూరి నర్సింగ్, ఆడె జంగు, ఉత్తూరి సత్తయ్య, వేణు తదితరులు ఉన్నారు.

## కంపు కొడుతున్న ట్యాంక్ బస్తీ - అధికారులు ఉన్నారా అని మండి పాటు



**కాసిపేట, సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి )** మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం సోమగూడెం (కే) గ్రామ పంచాయతీలోని ట్యాంక్ బస్తీ ప్రాంతం మొత్తం కంపు కొడుతుందని గ్రామస్తులు మండి పడుతున్నారు. శనివారం ఈ మేరకు గ్రామస్తులు అధికారుల నిర్లక్ష్య తీరుపై నిరసన తెలిపి సమస్య లను వెల్లడించారు. కాలువలు పూడికలు తీయక కాలువలు నిండి ఇళ్లలోకి, రోడ్లపైకి డ్రైనేజీ నీరు చేరుతుందని ఆవేదన చెందారు. కాలువల్లో కాకుండా రోడ్లపై నీళ్లు పరుతున్నాయన్నారు. పారిశుధ్య పనుల జాడే లేదని, దింతో గ్రామం అధ్వానంగా ఉందని తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. క్లోరినేషన్ లేక దోమలతో రోగాల బారిన పడుతున్నా పట్టించుకునే నాధుడే లేదని, అసలు అధికారులు ఉన్నారా అని మండి పడ్డారు. ఇక వీధి దీపాలు లేవని, పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉందని, ఉన్నత అధికారులు పరిశీలించి సమస్యను పరిష్కరించాలని కోరారు.

# బిల్లులు రాక జీతాలు లేక కుటుంబాలతో దసరా పండుగ ఎలా జరుపుకోవాలి...

మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు దాసరి రాజేశ్వరి, ఎండి.రఫీయా




**మంచిర్యాల 13,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):** బిల్లులు రాక జీతాలు లేక కుటుంబాలతో దసరా పండుగ ఎలా జరుపుకోవాలని మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దాసరి రాజేశ్వరి, ఎండి.రఫీయా లు ఆవేదనతో ప్రశ్నించారు . మంచిర్యాల జిల్లా మధ్యాహ్న భోజన కార్మిక సంఘం (సిఐటియు) నాలుగ వ మహాసభలను శనివారం రోజున మంచిర్యాల పట్టణంలో నిర్వహించారు . ముందుగా మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా అధ్యక్షురాలు దాసరి రాజేశ్వరి సీఐటీయూ జెండా ఆవిష్కరణ చేశారు. జిల్లా అధ్యక్షురాలు దాసరి రాజేశ్వరి ఈ మహాసభకు అధ్యక్షత వహించారు. ముందుగా ఈ మధ్యకాలంలో మరణించిన అమరవీరులకు అందరు సంతాపం తెలిపారు . రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ బిల్లులు , జీతాలు చెల్లించకపోతే ఎలా సోమవారం అనగా సెప్టెంబర్ 15 వ తేది నుండి జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లోని ఎంఈఓ కార్యాలయం ముందు ధర్నాలు చేయాలని మధ్యాహ్న భోజన కార్మిక సంఘం (సిఐటియు) పిలుపునిచ్చింది. మధ్యాహ్న భోజన కార్మిక సంఘం 4వ జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం కార్మికులకు ప్రతినెలా 10 వేలు రూపాయలు వేతనం చెల్లించాలని , పెండింగ్ లో ఉన్న 9 నెలలు కోడి గుడ్ల బిల్లులు, 9,10 విద్యార్థులు మెనూ చార్జీలు 4 నెలలు వెంటనే చెల్లించాలని, పెండింగ్లో ఉన్న బిల్లులు, జీతాలు చెల్లించాలని ఎంఈఓ ఆఫీసుల ముందు ధర్నాలకు సిఐటియు పిలుపు నిచ్చారు . ఈ సందర్భంగా దుంపల రంజిత్ కుమార్ సిఐటియు జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ, మధ్యాహ్న భోజన కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై , ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై చర్చించడం జరిగిందని , గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 యేండ్ల కాలంలో అధికారంలో ఉన్నప్పటికీ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోగా, పాఠశాలల్లో ఉదయం టిఫిన్లు పెట్టాలని ఒత్తిడి చేయడం వల్ల కార్మికులు సుమారు 80 వేల నుంచి 1 లక్ష రూపాయలు అప్పు చేసి టిఫిన్లు పెట్టారని, ఆ టిఫిన్ బిల్లులు, జీతాలు నేటికీ చెల్లించలేదన్నారు . ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు మధ్యాహ్న భోజన కార్మికులకు పదివేల రూపాయల వేతనం చెల్లిస్తామని హామీ ఇచ్చి నేటికీ సంవత్సరం గడిచినప్పటికీ కూడా 9 నెలల కోడిగుడ్ల బిల్లులు, 9, 10 విద్యార్థుల మెనూ చార్జీలు 4 నెలలవి చెల్లించలేదన్నారు . ఒకవైపు కూరగాయల ధరలు, నిత్యవసర సరుకులు ధరలు రోజురోజుకు పెరుగుతున్న విద్యార్థుల మెనూ ఛార్జీలు మాత్రం పెంచడం లేదన్నారు . 25 ఏళ్లుగా పని చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు ఉద్యోగ భద్రత,ప్రమాదాభీమా , పెన్షన్ సౌకర్యాలు కల్పించాలని, ఐడి కార్డులు, యూనిఫామ్ లు ఇవ్వాలని ఎన్నో సార్లు ప్రభుత్వాలకు మొరపెట్టుకున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు . సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గోమాస ప్రకాష్ మాట్లాడుతూ, తెలంగాణ సాయుధ రైతంగ పోరాటంలో కీలక పాత్ర పోషించిన చాకలి ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకొని మధ్యాహ్న భోజన కార్మికులందరూ సమస్యల పరిష్కారానికై పోరాటాలకు సిద్ధంగా ఉండాలన్నారు . అనంతరం నూతన జిల్లా కమిటీని 20 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . జిల్లా అధ్యక్షురాలు దాసరి రాజేశ్వరి , జిల్లా ఉపాధ్యక్షులు కరిమా, సేపురి లక్ష్మి, వసంత,వరలక్ష్మి, కోశాధికారి గడ్డం లక్ష్మి , జిల్లా కార్యదర్శి ఎండి.రఫీయా , జిల్లా సహాయ కార్యదర్శులు గా సరిత సుభద్ర జ్యోతి మదనమ్మ, సభ్యులు సునీత బుచ్చమ్మ రాజమ్మ లను ఎన్నుకున్నారు . ఈ మహాసభలో అంబటి లక్ష్మణ్ సిఐటియు జన్నారం మండల కన్వీనర్, జిల్లాలోని 16 మండలాల నుంచి మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమోదించిన తీర్మానాలు .... పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రతి విద్యార్థికి 20 రూపాయల మేనూ చార్జీలు పెంచాలని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం మధ్యాహ్న భోజన కార్మికులకు 10 వేల రూపాయల వేతనం చెల్లించాలని, ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలలో మధ్యాహ్న భోజన కార్మికులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, బిఆర్ఎస్ ప్రభుత్వం పెట్టించిన టిఫిన్ డబ్బులను వెంటనే చెల్లించాలని, కార్మికులందరికీ ఉద్యోగ భద్రత, పెన్షన్, 50 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో వంట గదిని ను నిర్మించాలని, గ్యాస్ ను, కోడిగుడ్లను ప్రభుత్వమే ఉచితంగా సరఫరా చేయాలని, మధ్యాహ్న భోజన కార్మికులపై అధికారుల బెదిరింపులు ఆపాలని, మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయపాత్రకు అప్పగించొద్దని తీర్మానించారు .

## మాజీ ప్రభుత్వ విప్ ఓదెలును కలిసిన నాయకులు



**మంచిర్యాల/మందమర్రి , 13,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):** మాజీ ప్రభుత్వ విప్, చెన్నూరు మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు ను శనివారం మందమర్రి లోని 2వ జోన్ లో గల ఆయన నివాసం లో పలువురుజర్నలిస్టులు , రాజకీయ,కుల సంఘాల నాయకులు కలిసి పరామర్శించారు. గత కొన్ని నెలలుగా నల్లాల ఓదెలు అనారోగ్య కారణం గా హైదరాబాద్ లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందారు. ఆయన క్షేమంగా తిరిగి వచ్చిన సందర్భంగా సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లాధ్యక్షుడు నరేడ్ల శ్రీనివాస్, మందమర్రి సీనియర్ నాయకుడు ఎం డీ అబ్బాస్ మాట్లాడుతూ, మూడు సార్లు ఎమ్మెల్యే గా సేవలందించిచిదించి ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు సాధించుకున్న వ్యక్తి గా ప్రజల్లో చెరగని ముద్ర వేశారన్నారన్నారు .రాజకీయాల్లో పార్టీ కతీతంగా సేవలందించి అజాత శత్రువు గా వెలుగొందార నీ ఆయన క్షేమంగా ఉండాలని కోరుతూ ప్రజలు పూజలు నిర్వహించడం పట్ల ఆయనపై ప్రజలకున్న అభిమానం అపార మన్నారు. భవిష్యత్ లో మంచి రాజకీయంగా ఉన్నత స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సగర సంఘం జిల్లా అధ్యక్షుడు బర్ల సదానందం, జిల్లా కుర్మ సంఘం అధ్యక్షుడు శ్రీశైలం, మొగుళ్ళ పల్లి దామోదర్,రాగిది రాంరెడ్డి, చెనిగారపు జనార్దన్, విజయ్, గూడూరు వెంకట్రాజం, యాది రెడ్డి, రాజేందర్,శ్రీనివాస్, ఓ. సాగర్ బాబు,ఎం. డీ ,మజార్, తదితరులు పాల్గొన్నారు

## పురుగుల మందు సేవించి యువకుడు మృతి...

**తాండూర్ సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి)** తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రేచిని గ్రామానికి చెందిన రాచకొండ వెంకటేష్ పోచయ్య (35) అనే వ్యకి పురుగుల మందు సేవించి ఆత్మహత్య కు పాల్పడినట్లు తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం వెంకటేష్ మద్యం తాగడానికి అలవాటు పడి భార్య పిల్లల బాగోగులు చూసుకోక పోవడంతో భార్య పుట్టింటికి వెళ్ళడంతో మనస్తాపం చెంది మద్యం మత్తులో గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

## పేకాట రాయుళ్ల అరెస్టు...



**తాండూర్ సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి)** తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు. తాండూర్ శివారులో పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో సిబ్బందితో కలిసి వెళ్లి దాడి చేసి పట్టుకోవడం జరిగింది అన్నారు పట్టుకున్న వారిలోడోంగ్రె ఆత్మ రావు ,నసీం ఖాన్ పాయిరాల తిరుపతి డోంగ్రి విలాస్ ,గడివేల వెంకటేష్ సిద్ధం గట్టయ్య లను అరెస్టు చేసి వారి వద్ద నుండి 1090/బి రూపాయలు నగదును స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ తెలిపారు. మని ఎక్కడైనా ఆడినట్లు సమాచారం తెలిస్తే తమకు తెలియజేయాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు,

## తాండూరులో సీతారాం ఏచూరికి ఘన నివాళి




**తాండూర్ సెప్టెంబర్ 13( ప్రజాజ్యోతి)** సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి మండల కేంద్రంలో నిర్వహించారు. ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి దాగం రాజారాం మాట్లాడుతూ భారతదేశ రాజకీయ రంగంలో సీపీఎం పార్టీ యోధుల్లో ఒకరైన సీతారాం ఏచూరి పేదల పక్షపాతిగా పనిచేశారని కొనియాడారు.రైతు,కార్మిక, ఉద్యోగ రంగ సమస్యలపై అలుపెరగని పోరాటాలు చేశారని అన్నారు. పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారమవుతాయని చాటిచెప్పి దేశవ్యాప్తంగా అనేక ఉద్యమాలకు దిక్సూచిగా నిలబడ్డారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు దుర్గం నాన్నయ్య, వేల్పుల శంకర్, బొల్లం రాజేశం, కే బాపు, తిరుపతి, వడ్లాల చందు, రామచందర్, తన్నీరు శ్రీనివాస్, సాబీర్, మారెల్లి బుచ్చన్న, లక్ష్మయ్య, చందు, బొమ్మ మల్లేష్, లింగయ్య, నాయకులు, తదితరులు పాల్గొన్నారు..

# మత్స్యశాఖ మహిళా సంఘాలకు ప్రభుత్వం చేయూత

రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద



**మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబర్ 13 ప్రజా జ్యోతి:** ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ జిల్లాలోని మత్స్యశాఖ మహిళా సంఘాలకు చేయూత అందించడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద తెలిపారు. శనివారం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో గల మత్స్య పారిశ్రామిక సహకార సంఘం భవనంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాష్ లతో కలిసి మత్స్యకారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని రంగాలను అభివృద్ధి చేయడంతో పాటు మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా ఇందిరా మహిళా శక్తి పథకం,మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇండ్లు ఇతర కార్యక్రమాల ద్వారా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో మత్స్యశాఖ మహిళా సహకార సంఘాన్ని ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని, ప్రతిపాదిత మహిళా సహకార సంఘాన్ని తెలంగాణ సహకార సంఘాల చట్టం 1964 ప్రకారం నిబంధనలకు లోబడి రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 132 సంఘాలు నమోదు అయి ఉన్నాయని, సంఘ సభ్యులు ఎవరైనా ప్రమాదవశాత్తు చనిపోతే ప్రభుత్వం 5 లక్షల రూపాయల వరకు ప్రమాద భీమా సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు.రాష్ట్రంలో మత్స్యకారుల మహిళా సంఘాలకు ప్రభుత్వం 21వేల కోట్ల రూపాయలు కేటాయించిందని తెలిపారు. రేషన్ కార్డుదారులకు రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేసేందుకు12 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని తెలిపారు.ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కొరకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని,అధికార యంత్రాంగం సమన్వయంతో సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం 134 మంది మత్స్యకార సహకార సంఘ సభ్యులకు ప్రొసీడింగ్స్ అందజేశారు. ఈకార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి గురించి కవిత మాటలు దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉన్నాయి

గత పది ఏళ్లలో సింగరేణి కార్మికులను మోసం చేశారు

సింగరేణిని మోసం చేశారు ,వంచించారు , కార్మికుల రక్తాన్ని పీల్చారు

ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ బి . జనక ప్రసాద్



**మంచిర్యాల 13,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):** సింగరేణి గురించి,తమ ప్రభుత్వం, యూనియన్ గురించి కవిత మాటలు దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉన్నాయని ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ బి . జనక ప్రసాద్ విమర్శించారు . హెచ్ఎంఎస్ గౌరవ అధ్యక్షురాలు కవిత సింగరేణిలో పెద్ద ఎత్తున అవినీతి జరుగుతోందని, కాంగ్రెస్ నేతలకు వాటా వెళ్తోందని కాంగ్రెస్ ప్రభుత్వం పై, ఐఎన్టియుసి పై చేసిన విమర్శలను ఆరోపణలను జనక్ ప్రసాద్ తీవ్రంగా ఖండించారు. మీరు టిఆర్ఎస్ పార్టీ అనుబంధ కార్మిక సంఘం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘానికి గౌరవాధ్యక్షురాలుగా, మీ యూనియన్ నాయకులు పది సంవత్సరాలు సింగరేణిని మోసం చేశారని ,వంచించారని, కార్మికుల రక్తాన్ని పీల్చారని దుయ్యబట్టారు. దాని ఫలితంగా కోల్ బెల్ట్ వ్యాప్తంగా కార్మికులు మీ ఎమ్మెల్యే, ఎంపీలను గత ఎన్నికల్లో చిత్తుగా ఓడించారని గుర్తింపు సంఘం ఎన్నికల్లో మీ యూనియన్ కనీసం పోటీ చేయని పరిస్థితికి తీసుకువచ్చారని అప్పుడే మర్చిపోయారా అని కవితను ప్రశ్నించారు. అది మీ యూనియన్ నేతల అవినీతికి తార్కాణం కాదా , మీరు పార్లమెంటు సభ్యురాలుగా ఉన్నప్పుడు కేంద్రం తీసుకువచ్చిన కుట్రపూరిత ఎంఎండిఆర్ చట్టానికి మద్దతు తెలిపింది మీరే కదా, అలాగే బొగ్గు గనుల వేలంలో సింగరేణి సంస్థ పాల్గొనకుండా కుట్ర చేసి ఈ పార్టీ బినామీలకు బొగ్గు బ్లాకులు వెళ్లేలా పరోక్షంగా వ్యవహరించింది మీ పార్టీ కాదా, వాటి కారణంగా సంస్థకు 60 వేల కోట్ల భారీ నష్టం వాటిల్లిందని నిజం కాదా, ఇది ఎవరి వైఫల్యమని అన్నారు . మీ ఇంట్లోని పంచాయతీతో కొత్త కుంపటి పెట్టి ప్రస్తుతం కార్మికులపై కపట ప్రేమను చూపించడం ఏంటని, 10 ఏళ్లుగా మీ యూనియన్ గుర్తింపు సంఘం గా ఉన్నప్పుడు కార్మికుల కోసం మీరు ఏం చేశారో కార్మికులకు సమాధానం చెప్పాలన్నారు. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ శ్రీరాంపూర్ కు వచ్చిన సందర్భంలో జరిగిన సభలో ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయలేక పోయారన్నారు . ప్రస్తుతం ప్రజా ప్రభుత్వంగా ఏర్పడిన తమ కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణిలో ఎన్నోఅ లేనివిధంగా రికార్డు స్థాయి ఉత్పత్తి, రవాణా, లాభాలను సాధిస్తున్నదని అన్నారు. అసెంబ్లీ సాక్షిగా కేసీఆర్ తెలంగాణలో ఒక కాంట్రాక్టు కార్మికుడు కూడా లేడని అబద్ధం చెబితే, కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణిలోని 30 వేల మంది కాంట్రాక్టు కార్మికులకు దేశంలో ఎక్కడలేని విధంగా 5 వేల లాభాల వాటా ఇస్తున్నది నిజం కాదా అని అన్నారు. గత 10 ఏళ్లల్లో మీరు చేయలేనిది కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 45 రోజుల్లోనే చేసిందన్నారు . డిపెండెంట్ ఉద్యోగుల వయోపరిమితిని 35 నుంచి 40 సంవత్సరాలకు పెంచామని, కార్మికులకు ఒక కోటి ప్రమాద బీమా, కాంట్రాక్టు కార్మికులకు 40 లక్షల బీమా, కాంట్రాక్టు కార్మికులకు 5 వేల బోనస్, బిసి లైజనింగ్ అధికారుల నియామకం, రాజస్థాన్ ప్రభుత్వంతో సోలార్ థర్మల్ విద్యుత్ ప్రాజెక్టుల ఒప్పందం చేసుకుందన్నారు. అదేవిధంగా త్వరలో హైదరాబాదులో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం, సింగరేణి విస్తరించి కర్ణాటకలో బంగారు, రాగి గనులను సాధించడం ,ఇవన్నీ కాంగ్రెస్ ప్రభుత్వమే చేసిందన్నారు . ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం పై అనవసరమైన అనుచిత విమర్శలు మానాలని కార్మికుల శ్రేయస్సు కోసం పనిచేయాలని కవితకు జనక్ ప్రసాద్ సలహా ఇచ్చారు.

## మంత్రి వివేక్ వెంకటస్వామి లను కలిసిన జిఎం రాధాకృష్ణ..



**మందమర్రి , సెప్టెంబర్ 13(ప్రజాజ్యోతి):** మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ చెన్నూర్ శాసనసభ్యులు, మంత్రి వివేక్ వెంకటస్వామి లను కలిసి పుష్పగుచ్చం అందచేసారు. ఇటీవల ఏరియా జనరల్ మేనేజర్ బాధ్యతలు చేపట్టిన రాధాకృష్ణ శనివారం జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా మంత్రి వివేక్ వెంకటస్వామి లను కలిశారు. ఏరియా యొక్క స్థితి గతులను మంత్రి వివేక్ వెంకటస్వామికి జిఎం రాధాక్రిష్ణ తెలిపారు

## రబీ సి.ఎం.ఆర్. లక్ష్యాలను అక్టోబర్ 31వ తేదీలోగా పూర్తి చేయాలి.

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబర్ 13 ప్రజా జ్యోతి:** 2024-25 రబీ సీజన్ కు సంబంధించిన సి.ఎం.ఆర్. లక్ష్యాలను అక్టోబర్ 31వ తేదీలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ లతో కలిసి అధికారులు, రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు, రైస్ మిల్లర్లతో సి.ఎం.ఆర్. లక్ష్యాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2024-25 రబీ సీజన్ కు సంబంధించిన సి.ఎం.ఆర్. లక్ష్యాలను అక్టోబర్ 31వ తేదీలోగా పూర్తి చేసే విధంగా అధికారులు, రైస్ మిల్లర్లు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. రైస్ మిల్లర్లు తమకు కేటాయించిన ధాన్యాన్ని ప్రతి రోజు మిల్లింగ్ చేసి సి.ఎం.ఆర్. చేయాలని, గడువులోగా సి.ఎం.ఆర్. లక్ష్యాలు పూర్తి చేయని రైస్ మిల్లులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఆదివారం మానవతా సేవ

ఉచిత ఆటో అందిస్తున్న అయిల్లా శంకర్




**కాగజ్ నగర్ రూరల్: సెప్టెంబర్13 (ప్రజా జ్యోతి)** కాగజ్ నగర్ మండలం భట్టుపల్లి గ్రామంలోని సిబాపు కాలానికి చెందిన అయిల్ల వారి సేవా సమితి అధ్యక్షులు అయిల్ల శంకర్, కాగజ్‌నగర్ పట్టణంలో ప్రజల సేవలో ఒక కొత్త ఆరంభం చేశారు. పట్టణంలోని 30 వార్డులలో ప్రతి ఆదివారం, ఎవరి కుటుంబంలోనైనా దహన కార్యక్రమం ముగిసే పది రోజుల వరకు ఉచితంగా తన ఆటో సేవ అందిస్తానని ఆయన ప్రకటించారు. ప్రజలకు ఈ సేవా కార్యక్రమం గురించి తెలియజేయడానికి ప్రతి వార్డు వద్ద సేవా సమితి ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీ మాజీ కౌన్సిలర్ గోడిసెలా ఏలేశ్, నాయకులు ఈర్ల సునీల్, వేల్పుల ప్రదీప్, చిప్పకుర్తి శ్రీనివాస్, శెట్టి వెంకటేష్, చిందం లక్ష్మణ్,లక్ష్మీ నారాయణ, తదితరులు అయిల్ల శంకర్‌ను ఘనంగా సన్మానించి, ఆయన చేస్తున్న మానవతా సేవను అభినందించారు. ప్రజా సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తానన్న అయిల్లా శంకర్ ఈ నిర్ణయం స్థానికంగా విశేషంగా ప్రశంసలు అందుకుంటోంది

# హిందీ భాషపై పట్టు సాధించాలి .

-ఆర్ సి ఓ, సేరు శ్రీధర్

**లక్సెట్టిపేట సెప్టెంబర్ 13(ప్రజాజ్యోతి)** హిందీ భాషపై ప్రతి ఒక్కరు పట్టు సాధించాలని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల, కళాశాలల ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఆర్ సి ఓ సేరు శ్రీధర్ తెలిపారు. లక్సెట్టిపేట పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల కళాశాలలో శనివారం ముందస్తుగా హిందీ దివస్ ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమం ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి మాతృభాష తెలుగు ఇంగ్లీష్ తోపాటు హిందీ భాష వస్తే ప్రపంచంలో ఏ చోటనైనా జీవించవచ్చు అన్నారు. హిందీ భాష రాజవాసి అని హిందీ భాషా ప్రచారం కోసం గత రెండు వందల సంవత్సరాల నుండి వ్యోహార్ రాజేంద్ర సింగ్ తోపాటు భారతేందు హరిచంద్ర లాంటి వాళ్లు కృషి వల్లనే ఈరోజు హిందీ భాష రాజభాషగా రాజ్యాంగం సెప్టెంబర్ 14 1949 సంవత్సరంలో ప్రకటించిందన్నారు. స్వాతంత్రం తీసుకువచ్చే సమయంలో మహాత్మ గాంధీ, నెహ్రూ,పటేల్ తదితరులంతా హిందీ భాషని మాట్లాడే వారని గుర్తు చేశారు. కేవలం భారతదేశంలోనే కాకుండా ప్రపంచ దేశాలలో కూడా ప్రతి ఒక్కరు హిందీ భాషను నేర్చుకుంటున్నారని తెలిపారు. పలు వ్యాపార లావాదేవీలు నిమిత్తం ప్రతి ఒక్కరికి ఇంగ్లీష్ భాష రాదు కాబట్టి హిందీ మాట్లాడంతోనే వ్యాపార లావాదేవీలు జరుగుతున్నాయన్నారు. మన ప్రాంత వాసులకు హిందీ ఎక్కువగా మాట్లాడడం వస్తుంది కాబట్టి హిందీకి అంత ప్రాధాన్యత లభించిందన్నారు. అంతేకాకుండా ప్రపంచ దేశాల్లో సైతం హిందీ





విశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేసి హిందీ భాష ప్రచారం చేస్తున్నారన్నారు. మనం కూడా తప్పకుండా హిందీ భాష నేర్చుకోవాలని తెలిపారు. అనంతరం ప్రిన్సిపల్ మంగ మాట్లాడుతూ విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుండి హిందీ విద్యను నేర్చుకున్నట్లయితే ఉన్నత స్థాయి విద్య వరకు చాలా ప్రావీణ్యం లభించడంతోపాటు మాట్లాడడం రాయడం సులభంగా వస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ జాతీయ భాష అయిన హిందీను కచ్చితంగా నేర్చుకోవాలని సూచించారు. అంతకు ముందు హిందీ ఉపాధ్యాయులు ఆర్సిఓ శ్రీధర్ ప్రిన్సిపల్ మంగ నుశాలువానుతో ఘనంగా సన్మానించారు. హిందీ దివస్ ను పురస్కరించుకొని వ్యాసరచన ఉపన్యాస పాటలు నృత్య పోటీలు ఏర్పాటు చేయగా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన సాంస్కృతి క కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. హిందీ ఉపాధ్యాయులు ప్రసన్నకుమార్, శైలజలను ప్రిన్సిపల్ ఉపాధ్యాయ సిబ్బంది శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏటీపీ తిరుమల్ తో పాటు ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## మంచిర్యాల రైల్వే స్టేషన్‌లో అదనపు స్టాపేజితో నాగ్‌పూర్ - సికింద్రాబాద్ - నాగ్‌పూర్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను జెండా ఊపి 15 న ప్రారంభించనున్న కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

దక్షిణ మధ్య రైల్వే ముఖ్య ప్రజా సంబ్బాల అధికారి ఎ. శ్రీధర్



**మంచిర్యాల 13,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):** భారత ప్రభుత్వ హోం వ్యవహారాల శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈ నెల 15 న మంచిర్యాల స్టేషన్‌లో జరుగనున్న కార్యక్రమంలో నాగ్‌పూర్ - సికింద్రాబాద్ - నాగ్‌పూర్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను మంచిర్యాల రైల్వే స్టేషన్‌లో అదనపు స్టాప్‌జితో జెండా ఊపి ప్రారంభిస్తారని, ఈ కార్యక్రమానికి ఇతర ప్రముఖులు మరియు సీనియర్ రైల్వే అధికారులు కూడా హాజరవుతారని దక్షిణ మధ్య రైల్వే ముఖ్య ప్రజా సంబ్బాల అధికారి ఎ. శ్రీధర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు .రైలు నంబర్ 20101/20102 నాగ్‌పూర్ - సికింద్రాబాద్ - నాగ్‌పూర్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ తెలంగాణను మహారాష్ట్ర రాష్ట్రంతో కలిపే ముఖ్యమైన రైలని, అదనపు స్టాపేజీ సదుపాయంతో, మంచిర్యాల ప్రజలు ఇప్పుడు ప్రీమియం దే జర్నీ ప్రయాణాన్ని అనుభవించగలుగుతారని, ఇది నాగ్‌పూర్ మరియు సికింద్రాబాద్ వైపు కూడా వేగవంతమైన ప్రయాణ ఎంపిక అవుతుందన్నారు .ముఖ్యంగా, ఈ రైలు తెలంగాణలోని కాజీపేట , రామగుండం మరియు బల్హార్షా , సేవాగ్రామ్ , చంద్రపూర్ స్టేషన్లను కూడా కలుపుతుందని, తద్వారా మంచిర్యాల ప్రజలకు అదనపు ప్రయాణ సౌకర్యాన్ని అందిస్తుందన్నారు .మంచిర్యాల ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు ఇది మొదటి వందే భారత్ ఎక్స్‌ప్రెస్ అని, ఈ రైలు తక్కువ ప్రయాణ సమయంతో సౌకర్యవంతమైన పగటి ప్రయాణాన్ని అందిస్తూ రైలు వినియోగదారులు తమ ప్రయాణ ప్రణాళికను మరింత సౌకర్యవంతంగా ప్లాన్ చేసుకోవడానికి వీలు కల్పిస్తుందన్నారు . మంచిర్యాలలో స్టాపేజి ఏర్పాటు చేయడం వలన వాణిజ్యం, వర్తకం మెరుగుపరచడం ద్వారా , వివిధ ప్రాంతాల ప్రజల మధ్య పరస్పర ఆధారపడటాన్ని బలోపేతం చేయడం ద్వారా ఈ ప్రాంత ప్రజల సామాజిక-ఆర్థిక అభివృద్ధిని పెంచడానికి కూడా సహాయపడుతుందన్నారు . మంచిర్యాల రైల్వే స్టేషన్‌లో అదనపు స్టాపేజి 15 నుండభి అమలులోకి వస్తుందన్నారు .15 న రైలు నెం. 20101 నాగ్‌పూర్ - సికింద్రాబాద్ వరకు అలాగే రైలు నెం. 20102 సికింద్రాబాద్ - నాగ్‌పూర్ వరకు ,రైలు నంబర్ 20101 నాగ్‌పూర్ - సికింద్రాబాద్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ స్టేషన్లు రైలు నెం. 20102 సికింద్రాబాద్ - నాగ్‌పూర్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ చేరు /బయలుదేరు సమయం చేరు /బయలుదేరు సమయం 05.00 బయలుదేరు సమయం నాగ్‌పూర్ 20.20 చేరుతుంది .07.20/07.25 బల్హార్షా ,17.25/17.30 08.49/08.50 మంచిర్యాల, 15.37/15.38 ,09.08/09.10 రామగుండం 15.23/15.25, 10.04/10.06 కాజీపేట 14.28/14.30 12.15 చేరు సమయం సికింద్రాబాద్ 13.00 బయలుదేరు సమయం అని తెలిపారు .

## రైతులకు విద్యుత్ సమస్య కలుగకుండా చూస్తాం .

-ఏఈ గణేష్



**లక్సెట్టిపేట, సెప్టెంబర్ 13(ప్రజాజ్యోతి) :** రైతులకు విద్యుత్ సమస్య కలుగకుండా చూస్తాంమని ఏఈ గణేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతుల సమస్యలను క్షేత్రస్థాయిలోనే తెలుసుకొని పరిష్కరించేందుకు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో శనివారం మున్సిపాలిటీ లోని మోదేల లో పొలం బాటను నిర్వహించా మన్నారు. ఈ సందర్భంగా రైతులు విద్యుత్ సిబ్బందిని కలిసి వంగిన పోల్స్ ను సరి చేయడం ట్రాన్ఫార్మర్ల వద్ద ఎర్తింగు, లూస్ లైన్స్ సరిచేశారు. రైతులు పొలాలలోని మోటార్లకు కెపాసిటర్లు అమర్చుకోవాలన్నారు సూచనలు చేశారు. దాని ద్వారా నాణ్యమైన విద్యుత్ అందుతుందన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే రైతులు విద్యుత్ సిబ్బందికి తెలియజేయాలన్నారు. అగ్రికల్చర్ కు నాణ్యమైన విద్యుత్ అందియడమే తమ లక్ష్యం అని అన్నా రు. ఈ కార్యక్రమంలో జి నర్సింగరావు, ఎఫ్ఎం సత్యనారాయణ, లైన్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, భూమన్న,స్థానిక విద్యుత్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు

## డిగ్రీ అడ్మిషన్లకు స్పెషల్ పేజ్ రిజిస్ట్రేషన్లు.

**లక్సెటి పేట సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి) :**పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలలో డిగ్రీ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ పొందాలనుకునే విద్యార్థులకు దోస్త్ స్పెషల్ ఫేస్ అడ్మిషన్ రిజిస్ట్రేషన్ ఈనెల 15 మరియు 16వ తేదీన రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ అవకాశం కల్పిస్తున్నట్లు, అలాగే దోస్త్ రిజిస్ట్రేషన్ చేసుకున్నటువంటి విద్యార్థులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ మరియు డిగ్రీ మొదటి సంవత్సరం సీటు కన్ఫర్మేషన్ ఈనెల 17వ తేదీన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలలో ఉంటుందని లక్సెటిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మహాత్మ సంతోష్ తెలియజేశారు.

## మన ప్రధానుల సంప్రదాయం ఇది కాదు..

**ఇంటర్నెట్‌డెస్క్:** జాతుల మధ్య ఘర్షణ జరిగిన రెండేళ్ల తర్వాత ప్రధాని మోదీ మణిపుర్‌లో పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో ఆయన పర్యటనపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వయనాడ్‌లో విలేకరులతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. మణిపుర్‌లో ఘర్షణలు జరిగిన రెండేళ్ల తర్వాత ప్రధాని మోదీ అక్కడ పర్యటనకు వెళ్లడం దురదృష్టకరమన్నారు. భారత్‌లోని ప్రధానమంత్రుల సంప్రదాయం ఇది కాదంటూ విమర్శించారు. ప్రమాదాలు, విషాదాలు జరిగినప్పుడు ప్రధానులు వెంటనే అక్కడికి వెళ్తారన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి అందరు ప్రధానులు ఇదే పాటించారని తెలిపారు. కానీ, మోదీ మాత్రం రెండేళ్ల తర్వాత దీన్ని పాటిస్తున్నారంటూ ఎద్దేవా చేశారు. ఆయన ఇప్పటికే అక్కడ పర్యటించి ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు. ఇక, మోదీ పర్యటనపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా తీవ్ర విమర్శలు చేశారు. కాగా.. ప్రస్తుతం ఈశాన్య రాష్ట్రాల పర్యటనలో ఉన్న మోదీ మిజోరం రాజధాని ఐజోల్ కేంద్రంగా రూ.8,071 కోట్లతో కొత్తగా నిర్మించిన 51.38 కి.మీ. పొడవైన రైలు కారిడార్‌ను ప్రారంభించారు.

# మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకునేలా చర్యలు తీసుకోవాలి

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి):** జాతీయ మానవ హక్కుల కమిటీ కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా తరపున వాంకిడి మండలం దాబా గ్రామంలోని మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియ పర్చారు. ప్రమాదవశాత్తు వాగులో పడి తల్లితో పాటు అభం శుభం తెలియని ముగ్గురు చిన్నారులు మృతి చెందిన ఘటన కన్నీళ్ళు పెట్టిస్తుంది. ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలో చోటు చేసుకున్న సంఘటన స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వాంకిడి మండలంలోని దాబా గ్రామానికి చెందిన నిర్మలబాయి (35) వాగులో యూరియా బస్తాలు కడగడానికి,బట్టలు ఉతక డానికి ముగ్గురు పిల్లలతో వెళ్ళింది. ప్రమాదవశాత్తు ఆమె చిన్న కూతురు వాగులో కొట్టుకోపొగ ఆమెను కాపాడటానికి తల్లితో పాటు ఇద్దరు చిన్నారులు కూడా కొట్టుకపోవడం తో నలుగురు కూడా మృతి చెందడం జరిగింది. ఈ సంఘటనపై జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సంఘటన స్థలానికి స్థానిక ఎన్‌ఎచ్ఆర్సి కమిటీ సభ్యులను పంపి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని, జిల్లా యంత్రాంగానికి విజ్ఞప్తి చేశారు.

**కలకలం రేపుతున్న నలుగురి దుర్మరణం**

వాంకిడి మండలం దాబా గ్రామంలో పెను విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మొహార్లే నిర్మలబాయి (35), గణేష్ (12), మహెశ్వరి (13), శశికళ (8) దుర్మరణం చెందడంతో



గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని దాబా గ్రామానికి చెందిన నిర్మలబాయి (35) వాగులో యూరియా బస్తాలు,బట్టలు ఉతక డానికి ముగ్గురు పిల్లలతో వెళ్ళింది. ప్రమాదవశాత్తు ఆమె చిన్న కూతురు వాగులో కొట్టుకో పొగ ఆమెను కాపాడటానికి తల్లితో పాటు ఇద్దరు చిన్నారులు కూడా కొట్టుకొనిపోవడంతో మృతి చెందినట్లు సమాచారం అందించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# సత్తెనపల్లి ప్రాథమిక సహకార సంఘం కార్యాలయం ముందుధర్నా

**ఖానాపూర్ రూరల్ సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి )** ఖానాపూర్ మండలం సత్తెనపల్లి ప్రాథమిక సహకార సంఘం కార్యాలయం ముందు ఎరువుల కోసం శనివారం ధర్నా జరిగింది ఎం సి పి ఐ యు జిల్లా కార్యదర్శి అల్లెపు పీటర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వము అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచిన రైతుల సమస్యలను ఏ ఒక్కటి పరిష్కరించలేదని రైతు బంధు రైతు రుణమాఫీ తో పాటు చివరిగా రైతు పంటలు రైతులు లక్షల కొద్ది పెట్టుబడులు పెట్టి అప్పులు చేసి ఆత్మహత్యలు చేసుకుంటున్నా పరిస్థితుల్లో కూడా వరి పొలాలు పొట్ట మీదికి వచ్చిన ఇప్పటివరకు యురియా కొరత సిగ్గుచేటు అన్నారు వెంటనే కొడతా తీర్చని యెడల జిల్లా వ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు ఉధృతం కావడం తప్పదని హెచ్చరించారు రైతులు క్యూ లైన్లు పట్టి షుగర్తో బీపీతో జనాలతో కళ్ళు తిరిగి పడిపోతున్నపరిస్థితులు నెలకొన్నప్పటికీ స్థానికంగా ఉన్న ప్రజాప్రతినిధులు మాత్రం రైతులను ఓదార్చే పరిస్థితి లేదన్నారు తక్షణమేయుర్య సప్లై చేయాలి లేనియెడల



ఖానాపూర్ మంచిర్యాల హైవే రోడ్డుపై పెద్ద ఎత్తున రాస్తారోకో చేస్తూ కలెక్టర్ ఇక్కడికి వచ్చి సమాధానం ఇచ్చేవరకు కొనసాగిస్తామని అన్నారు

# ముండ్ల పొదలను తొలగించి ప్రమాదాలను నివారించి

**బోథ్, సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి)** బోథ్ మండలంలోని దన్నూరు బి గ్రామ సమీపంలో ముండ్ల పొదలు పెరిగి మూలమలుపు వద్ద ప్రమాదకరంగా తయారయ్యాయి. ఈ విషయాన్ని బోథ్ మండల కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త సేవకుడు చట్ల ఉమేష్ దృష్టికి ఆ గ్రామ యువత తీసుకెళ్లారు. దీంతో వెంటనే స్పందించిన ఉమేష్ శనివారం తన టీం బృందంతో వెళ్లి జెసిబి తో ముండ్ల పొదలను తొలగింప చేశారు. ముఖ్యంగా రాకపోకల సమయంలో ప్రయాణికులు చాలా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. సమస్యను పరిష్కరించడంతో కొంతవరకు ప్రమాదాలను నివారించినట్లు అయిందని గ్రామస్తులు పేర్కొన్నారు. అలాగే ఆయన మానవతా సేవను కొనియాడుతూ మీలాంటివారు ఊరికి ఒక్కరు ఉంటే చాలని ఇటువంటి సామాజిక సేవకుడు సమాజానికి అవసరమని తెలిపారు. ఆయన సేవలను ప్రశంసిస్తూ గ్రామస్తులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమేష్ సైన్యం, గ్రామస్తులు యువత



తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణకోటికి జీవనాధారం చెట్లే

– సుమలత, ఎస్వో కస్తూరిబా పాఠశాల చెన్నూరు

**చెన్నూరు సెప్టెంబర్ 13(ప్రజాజ్యోతి)** ప్రాణకోటికి జీవనాధారం చెట్లేనని చెన్నూరు కస్తూరిబా ఎస్వో సుమలత అన్నారు. శనివారం రోజున ఏక్ పేడ్ మాకే నామ్ అనే కార్యక్రమం పాఠశాలలో నిర్వహించి మొక్కలు నాటారు. విద్యార్థినీలు మొక్కలో తల్లిని చూసుకోవాలనే మంచి ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టి, విద్యార్థినీల తల్లులతో కలిసి మొక్కలు నాటించగా వారు సంతోషాన్ని వ్యక్తపరుస్తూ కార్యక్రమంలో భాగస్వాములయ్యారని ఆమె తెలిపారు. దాదాపు 30 మొక్కలను జిపిఎస్ యాప్ లో అప్లోడ్ చేశామని, నాటిన ప్రతి మొక్కను విద్యార్థినిలే రక్షించాలని సుమలత సూచించారు.

## అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ ప్రవేశాల గడువు పొడిగింపు




**వాంకిడి,సెప్టెంబర్ 13( ప్రజా జ్యోతి )** డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ మొదటి సంవత్సరం ప్రవేశాల గడువు పొడిగించబడిందని ఆసిఫాబాద్ డిగ్రీ కళాశాల (బెండరా) ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. కనకయ్య తెలిపారు. ముందుగా ఈ నెల 12వ తేదీ వరకు మాత్రమే అవకాశం ఉన్నప్పటికీ, విద్యార్థుల



సౌలభ్యం కోసం గడువు ఈ నెల 26వ తేదీ వరకు పొడిగించినట్లు ఆయన పేర్కొన్నారు. అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అవసరమైన పత్రాలతో సంబంధిత కళాశాలలో సంప్రదించి ప్రవేశాలు పొందాలని ఆయన సూచించారు. డిగ్రీ విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులకు ఇది శుభవార్త అని, మరింత సమాచారం కోసం కళాశాల కార్యాలయాన్ని సంప్రదించవచ్చని ప్రిన్సిపాల్ తెలిపారు.

## నిర్మల్ జిల్లా ఎస్ సి అధికారిగా టి.దయానంద్.

**నిర్మల్, సెప్టెంబర్ 13, ప్రజాజ్యోతి** నిర్మల్ కేంద్రంలో కామారెడ్డి జిల్లాలో ఎస్.సి. కార్పొరేషన్‌లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న టి. దయానంద్



బదిలీపై నిర్మల్ జిల్లా ఎస్.సి. అభివృద్ధి అధికారి (డి ఎస్ సి డివో)గా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. నూతన బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ను మర్యాదపూర్వకంగా కలిసి, పూల మొక్కను అందజేశారు. దయానంద్ కు శుభాకాంక్షలు తెలియజేసిన కలెక్టర్, క్రమశిక్షణతో పనిచేస్తూ, షెడ్యూలు కులాల అభివృద్ధి కోసం ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేసి, మరింత మందికి ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కార్యాలయ ఉద్యోగులు, తదితరులు ఉన్నారు.

## సామాజిక వారధి.. సేవే ఆయన పరమావధి

-ఆయన సేవలు విస్తృతం

-దన్నూర్ గ్రామానికి సొంత నిధులతో రోడ్డు, బ్రిడ్జి కి మరమ్మత్తులు

-సామాజిక సేవను విస్తరిస్తూన్న చట్ల ఉమేష్


-ఘనంగా సన్మానించిన ధన్నూర్ బి గ్రామ యువకులు

**బోథ్, సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి)** బోథ్ మండలంలోని ధన్నూర్ బి గ్రామంలోని వంతెన పైన ఉన్న సిసి రోడ్డు పగుళ్లు తేలి అద్వానంగా తయారైంది. భారీ వర్షాల వల్ల వరదలకు కొట్టుకుపోయి రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారింది. ఈ విషయాన్ని మండల కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త సేవకుడు చట్ల ఉమేష్ దృష్టికి ఆ గ్రామ యువకులు తీసుకెళ్లారు. దీంతో వెంటనే స్పందించిన ఉమేష్ శనివారం రోడ్డు పై ఎర్రమోరం పోసి మరమ్మత్తులు చేయించారు. అలాగే భారీ వర్షాల వల్ల వరదలు సంభవించి కొండ ప్రాంతాల నుంచి భారీగా వచ్చిన ముళ్ళ పోదలు చెట్లు బ్రిడ్జికి అడ్డంగా ఉండడం వల్ల రాకపోకలకు ఇబ్బందే కాకుండా చిన్నపాటి వర్షానికి బ్రిడ్జి పైనుంచి నిరు ప్రవహించేది బ్రిడ్జికిఅడ్డంగా ఉన్న చెట్లను, గణేష్ నిమజ్జనం వల్ల ఆగిపోయిన వాటిని జెసిబి సహాయంతో తొలగింప చేశారు. త్వరలోనే దన్నూర్ బ్రిడ్జికి శాశ్వత పరిష్కారం లభిస్తుందని, దీపావళి తర్వాత బ్రిడ్జి పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉందని ఆశ



భావం వ్యక్తం చేశారు. అనంతరం గ్రామ యువకులు పెద్దలు మరమ్మత్తులు నిర్వహించినందుకు కృతజ్ఞతగా ధన్నూర్ బి చట్ల ఉమేష్ ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాళ్ళ ఇంద్రారెడ్డి, మహమ్మద్ అబ్రార్, ఆత్మా డైరెక్టర్ గడ్డల నారాయణ, యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు వినయ్ రెడ్డి, అభి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా నాయకులు సామల సంతోష్, మాజీ సర్పంచ్ చాకలి ఆడేల్లు, రమణారెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, రితేష్ రెడ్డి, ఉమేష్ జాదవ్, ఎస్ కే సోయల్, స్వామి, అచ్చుతానంద రెడ్డి, మహమ్మద్ కౌసర్,తదితరులు పాల్గొన్నారు

## నూతన తహశీల్దార్ గా సంధ్యారాణి




**సారంగాపూర్, సెప్టెంబర్ 13 (ప్రజాజోతి)** సారంగాపూర్ మండల్ నూతన తహసీల్దార్ సంధ్యారాణి శనివారం బాధ్యతలు చేపట్టారు. నిర్మల్ జిల్లా కలెక్టరేట్ లో సుపరిండెంట్ గా విధులు నిర్వహించరు. సారంగాపూర్ తహశీల్దార్ గా పనిచేసిన శ్రీదేవి బదిలీపై నిర్మల్ కలెక్టరేట్ బదిలీ పై వెళ్లారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహశీల్దార్ ను కార్యాలయ సిబ్బంది పరిచయం చేసుకొన్నారు. అనంతరం సిబ్బంది నూతన తహసీల్దార్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## దొరికిన చరవాణి అప్పగింత



**సారంగాపూర్, సెప్టెంబర్13, (ప్రజాజోతి)** తాంద్ర గ్రామంలో మల్టీపర్పస్ వర్కర్గా పనిచేస్తున్న కొప్పుల నరేష్ పని చేస్తున్న సమయంలో తన చరవాణి పోగొట్టుకున్నాడు. విషయాన్ని గ్రహించిన మాజీ ఉపసర్పంచ్ కత్తెరపాక భుమేష్ స్పందించి, నరేష్ను పిలిచి గ్రామస్థుల సమక్షంలో చరవాణి అప్పగించారు. చరవాణి బాధితుడు నరేష్, గ్రామస్తులకు, భూమేష్ కు అభినందనలు తెలిపారు.

# అసత్య ప్రచారాన్ని ఆపాలి

-మంత్రి మంచి ఉద్దేశాన్ని చెడుగా వక్రీకరించిన ప్రతిపక్షాలు

-బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోద్దు గంగారెడ్డి

-బోథ్ రెవెన్యూ డివిజన్ ఏర్పాటు పక్క

-సోషల్ మీడియాలో కాకుండా ప్రతిపక్ష పార్టీలు అభివృద్ధికి కలిసి రావాలి

**బోథ్, సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి)** బోథ్ మండల కేంద్రంలో జరిగిన సంక్షేమ పథకాల చెక్కుల కార్యక్రమంలో బోథ్ రెవిన్యూ డివిజన్ గురించి ప్రస్తావిస్తూ ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడిన మాటలను ప్రతిపక్ష పార్టీల సోషల్ మీడియాలలో అబద్ధపు అసత్య ప్రచారాలు చేయడం తగదని, నిజాన్ని ప్రజలకు తెలిపినందుకు ఓర్వలేకనే దుష్ప్రచారానికి తెరలేపారని బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోద్దు గంగారెడ్డి బోథ్ పట్టణంలో చట్ల ఉమేష్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి పక్కాగా వెళ్తున్న సందర్భంలో ఓటమి భయంతోనే బిఆర్ఎస్, బిజెపి కార్యకర్తలు రాష్ట్ర మంత్రి గారిపై అసత్య ప్రకటనలను ప్రచారం చేస్తున్నారని వీటిని ప్రజలు నమ్మరని, రాబోయే పది సంవత్సరాలు కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని, స్థానిక సంస్థల ఎన్నికలలో మెజార్టీ సీట్లు కైవసం చేసుకుంటున్నారని ధీమా వ్యక్తం చేశారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకత్వం రెవెన్యూ డివిజన్ కోసం మంత్రి పై ఒత్తిడి తీసుకు




వస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వ పరిశీలనలో బోథ్ రెవెన్యూ డివిజన్ ఉందని ఉద్దేశపూర్వకంగా స్థానిక ఎమ్మెల్యే రెవెన్యూ డివిజన్ ని రాజకీయాల వాడుకుంటున్నారని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ చట్ల ఉమేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, ఏఎంసీ డైరెక్టర్ మహమ్మద్ అబ్రార్, ఆత్మా డైరెక్టర్ గడ్డల నారాయణ, అలాపటి అచ్చుతానంద రెడ్డి, జగన్, కౌసర్, కాయిపల్లి శ్రీనివాస్, ఫెరోజ్, పలువురు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెడికల్ కిట్లు,లైబ్రరీ స్టడీ టేబుల్స్ అందజేత- ఉపాధ్యాయుని ఉదారత



**ఖానాపూర్ రూరల్ సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి)నిర్మల్ జిల్లా** ఖానాపూర్ మండలంలోనిమస్కాపూర్ హైస్కూల్ భాషో పాధ్యాయులు వెన్నం అంజయ్య శనివారం విద్యార్థులకు మెడికల్ కిట్లు, లైబ్రరీ స్టడీ టేబుల్స్, పిల్లలు కూర్చునే మ్యాట్ అందచేసి తన ఉదారతను చాటుకున్నారు. మస్కాపూర్ విద్యార్థులకు రెండువేల విలువచేసే మెడికల్ కిట్లు,నెయిల్ కట్టర్లు, విద్యార్థిని లకు అందచేసిన సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించి ఆరోగ్యంగా ఉండాలని కోరారు. కాగా ఇదే రోజు కాగజ్ నగర్ మండలం బారెగూడ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు లైబ్రరీ లో కూర్చుండి చదువుకునేందుకు ఐదు వేల విలువచేసే స్టడీ టేబుల్స్, కూర్చునే మ్యాట్ ను అందచేశారు. ఈ సందర్భంగా ఆయనను ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు, కుర్ర శేఖర్, తొంటి శంకర్, షేక్ ఇమ్రాన్, జాగ్దండ్ లక్ష్మణ్ రావు, రాపర్తి కిషన్ ప్రసాద్, బాదోల్ల రవి కుమార్ తదితరులు అభినందించారు.

## నేడు పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఖానాపూర్ సెప్టెంబర్ 13 )ప్రజా జ్యోతి )** ఖానాపూర్ నియోజకవర్గంలోని పలు మండలాల్లో ఎమ్మెల్యే పటేల్ ప్రారంభోత్సవాలు శంకుస్థాపననేడు చేయనున్నారు ఉదయం 10 గంటల 30 నిమిషాలకు ఖానాపూర్ మండలం రాజుర గ్రామంలో నూతన ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని ప్రారంభిస్తారు. ఉదయం 10:50 నిమిషాలకు ఖానాపూర్ మండలం దాసు నాయక్ తండలో అంగన్వాడి భవన నిర్మాణానికి భూమి పూజ మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు కడెం మండలం సారంగాపూర్ గ్రామంలో అంగన్వాడి కేంద్ర భవన నిర్మాణానికి



భూమి పూజ మధ్యాహ్నం 2 గంటలకూ పెంబి మండలం మందపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రం భవన నిర్మాణానికి భూమి పూజ మధ్యాహ్నం 3 గంటల 30 నిమిషాలకు ఖానాపూర్ మండలం బాదంకుర్తి గ్రామంలో అంగన్వాడి కేంద్ర భవన నిర్మాణానికి భూమి పూజలు చేస్తున్నట్లు పార్టీ వర్గాలు ప్రకటనలో తెలిపారు

# జీవితాన్ని పోరాడి గెలవండి

**జీతాలు లేవని ప్రాణాలు కోల్పోతున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు వినతి**

**మానవ హక్కుల సంఘం ఖానాపూర్ అధ్యక్షుడు షేక్ షకీల్**



**ఖానాపూర్ సెప్టెంబర్ 13(ప్రజా జ్యోతి)** అరకొరా జీతాలతో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులు జీతాలు లేవని ప్రాణాలు కోల్పోవడం, కుటుంబాలను అనాధలుగా చేయడం సరికాదని ,జీవితాన్ని పోరాడి గెలవాలని మానవాక్కుల సంఘం ఖానాపూర్ అధ్యక్షులు షేక్ షకీల్ పిలుపునిచ్చారు. నల్గొండ జిల్లా ఎంపీడీవో కార్యాలయంలో ఈ పంచాయతీ ఔట్సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్న ఏలేటి సోమిరెడ్డి అనే వ్యక్తి శుక్రవారం సాయంత్రం ఆర్థిక ఇబ్బందులతో రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న నేపథ్యంలో స్పందించారు. తాము కూడా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఔట్సోర్సింగ్ ఉద్యోగిగా పని చేస్తున్నప్పటికీ గత ఆరు నెలలుగా ఎటువంటి జీతాలు లేకున్నా కుటుంబాలు నెట్టుకు వస్తున్నామని అయితే ఈ పరిస్థితుల్లో కుటుంబాలను విడిచిపెట్టి ప్రాణాలు తీసుకోవడం వంటి నిర్ణయాలకు తావు ఇవ్వకూడదని సాధ్యమైనంత పోరాడి, అక్రమాలు ఎక్కడ జరుగుతున్నాయో దానిపై యుద్ధాలు చేయాలని అందుకోసం రాష్ట్ర కార్యవర్గం తగు నిర్ణయం తీసుకొని, ప్రభుత్వాలను నిలదీసేందుకు సమాయత్తం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఇలాంటి సంఘటనలు రాష్ట్రంలో ఎన్నో జరిగిన ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరించడం శోచనీయమని అన్నారు. ఎన్నికల సమయంలో తమను వాడుకొని విడిచిపెట్టడం దారుణమని, కాంట్రాక్టర్లు ప్రభుత్వాలు తమను తమ కుటుంబాలను ఆదుకోవాలని, ప్రతినెలా సరిగ్గా జీతాలు ఇస్తే ఎలాగోలా తాము బ్రతుకులు ఈడుస్తామని ఆయన అన్నారు.

# కలెక్టరేట్ లో భయం భయం

**లోనికి వెళ్లడానికి భయపడు తున్న జనం, కార్యాలయం సి బ్బంది**



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 13, (ప్రజా జ్యోతి)** అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవనంలో సిబ్బంది బిక్కు బిక్కు ముందు కాలం గ డుపుతున్నారు. కలెక్టరేట్ లోకి వెళ్లడానికి ప్రజలు, సిబ్బంది, తీవ్ర భయాందోళన వ్యక్తం చే స్తున్నారు. గత కొన్ని రోజులు గా జిల్లాలో కురుస్తున్న భారీ వ ర్షాల వల్ల పురాతన కలెక్టరేట్ భవనం తడిసి ముద్దయింది. దాదాపు 1940 ప్రాంతంలో అప్పటి నైజాం కాలంలో నిర్మిం చిన ఈ భవనం పూర్తిగా శిథి లావస్థకు చేరుకుంది. ఇన్ని రోజులుగా అనేక గదులలో పెచ్చులూడుతూ వచ్చిన ఈ భవనం దశలవారీగా కూలీ దశకు చేరుకుంది. గత 11న కురిసిన భారీ వర్షానికి ఏ బ్లాక్ భవనం గది పూర్తిగా కూలింది. ఇది రాత్రి సమయంలో కూల డం వల్ల పెను ప్రమాదం తప్పిం ది. ఏ బ్లాక్ లో దాదాపు ప్రతి రోజు వంద మందికి పైగా ఉ ద్యోగులు పనిచేస్తున్నారు. ఆ భవనం పై కప్పు కూలే సమ యంలో అక్కడ ఎవరూ లేరు. కింద కూడా సిబ్బంది అప్పుడే విధులు నిర్వహించి ఇళ్ల లోకి వెళ్లి పోయారు. అక్కడ ఎవరు లేని సమయంలో ఆ భవనం ఒక్క సారిగా కుప్ప కూలడం తో పెను ప్రమాదం తప్పింది. ఆ భవనం కూలే సమయంలో పక్కనున్న కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో సమావేశం గదిలో ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ఇటీవల కు రిసిన భారీ వర్షాల వల్ల జరిగి న నష్టం పై సమీక్ష సమా వేశం నిర్వహిస్తున్నారు. సమావేశం ముగిసిన వెంటనే జిల్లా అధి కారులు, కలెక్టర్ రాజర్షి షా ఇ తర అధికారులు కూలిన ప్రదే శానికి వెళ్లి పరిశీలించారు. మ రుసటి రోజు ఉదయం ఘటన స్థలానికి నిపుణుల కమిటీ బృందం చేరుకుంది. భవనం స్థితిగతులను పరిశీలించారు. కలెక్టరేట్ లో ఉన్న వివిధ విభా గాలు అందులోనే కొనసా గించ డమా లేదా పూర్తిగా డిస్మెంటల్ చేయడమా అనేది పరిశీలన జ రిపారు. జిల్లా కేంద్ర సమీపం లోని బైపాస్ రోడ్డు పక్కన నూ తన కలెక్టరేట్ భవనం నిర్మా ణం పనులు కొనసాగుతున్నా యి. గత నాలుగేళ్లుగా ఈ భవ నం పనులు కొనసాగుతూనే ఉన్నాయి. ఇంకా పూర్తి కాకపో వడం వల్ల అధికార యంత్రాం గం అక్కడికి ఇంకా షిఫ్ట్ కాలేక పోయింది. అయితే ఈ పాత కలెక్టరేట్ భవనంలో ఏ బ్లాక్ పూర్తిగా కూలిపోవడం వల్ల మరి కొంతకాలం ఇందులో కా లం వెళ్ళీ వచ్చా లేదా అనేది నిపుణుల కమిటీ విచారణ జరిపింది. మరికొన్ని రోజుల వరకు ఈ భవనంలో విధులు కొనసాగించవచ్చని నిపుణుల కమిటీ సూచించింది. జాగ్రత్తగా విధులు నిర్వహించాలని కూ లిన ప్రదేశం వైపు నుంచి ఏమా త్రం రాకపోకలు జరపరాదని ని పుణుల కమిటీ సూచించింది. అందువల్ల జిల్లా యంత్రాంగం కొద్ది మార్పులు చేపట్టింది. ప్ర ధాన ద్వారం గుండా కాకుండా ఇతర మార్గాల ద్వారా లోనికి వెళ్లడానికి ఏర్పాట్లు చేసింది. ఏ బ్లాక్ లో విధులు నిర్వహిస్తు న్న సిబ్బందిని ఇతర గదుల్లోకి మార్చారు. అయినప్పటికీ కలె క్టరేట్ భవనం లోకి వెళ్ల డానికి సిబ్బంది, ప్రజలు, తీవ్ర భయాం దోళనలు చెందుతూనే ఉన్నా రు. మళ్ళీ ఎక్కడ, ఏ ముప్పు వాటిల్లుతుందోనని భయంతో అందులోకి పనుల నిమిత్తం వె ళ్తున్నారు. అధికారులు నిపు ణుల కమిటీ సూచన మేరకు ద్వారం మార్చారు. ఇందులో వీధుల నిర్వహిస్తున్న ఇతర శా ఖల వారికి ద్వారం మార్చి ఏ ర్పాట్లు చేశారు.

## మధ్యవర్తిక స్వచ్ఛంద సేవా సంఘం




**ఖానాపూర్ సెప్టెంబర్ 13(ప్రజా జ్యోతి)** న్యాయ సాయానికి మధ్యవర్తిత్వం……ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం లో లోక్ ఆదాలాత్ లో కమ్యూనిటీ మీడియేషన్ వాలంటీర్స్ (సంఘంలో పేరుకు పోయిన సమస్యలను మధ్యవర్తితం చేస్తూ పరిస్కారం చేయడానికి సంఘ మధ్యవర్థిత స్వచ్ఛందా సేవకులుగా ఖానాపూర్ లో మండల కమిటీ ని ఏర్పాటు శనివారం జరిగింది ఇందులో సభ్యులుగా నువ్వుల రాజేందర్,మహాజన్ జితేందర్, పడాల ప్రభాకర్, రాపెల్లి రాజు యాదవ్,కల్వకుంట్ల వినయ్,న్యాయవాది డాక్టర్ సన్నిత్ గాడ్వాలే శుభాష్,కుర్ర శేఖర్,లక్కవత్తుల రమేష్, లండేరి పరమేష్, తదితరులు ఉన్నారు న్యాయబరణమైన సమస్యలకు మధ్యవర్తం వహిస్తామని ఈ సందర్భంగా సభ్యులు అన్నారు

## గొడ్డలి తో హల్ చల్ కేసు నమోదు చేసిన పోలీసులు



**సారంగాపూర్, సెప్టెంబర్ 13,(ప్రజాజోతి)** సాయంత్రం జాం గ్రామానికి చెందిన ఆకుల శివ సారంగాపూర్ మండల్ కేంద్రంలో బస్టాండ్ వద్ద తాగిన మైకంలో గొడ్డలి పట్టుకొని న్యూసెన్స్ చేస్తూ వచ్చి పోయే వాహనాలకు ఆటంకం కలిగించగా అతని పైన కేసు నమోదు చేశామని శ్రీకాంత్ తెలిపారు. చట్టానికి విరుద్ధంగా వెళ్తే కేసులు నమోదు చేస్తామని అన్నారు.

## కక్షలతో కాదు.. కరుణతో సాగాలి

**-సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలి**

**-సహనం సామరస్యమే అన్నింటికీ మేలు**

**-జిల్లా జడ్జి కే ప్రభాకర్ రావు**



**బోథ్, సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి)** జాతీయ లోక్ ఆదాలత్ లో బాగంగా బోథ్ జూనియర్ కోర్టు లో నిర్వహించిన లోక అదాలత్ లో ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే ప్రభాకర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే ప్రభాకర్ రావ్ మాట్లాడుతూ రాజి మార్గమే రాజ మార్గం అని తెలియజేస్తూ లోక్ అదాలత్ ప్రాముఖ్యతను తెలియజేశారు. అనంతరం నూతన కోర్టు భవనాన్ని పరిశీలించారు. తదనంతరం జూనియర్ సివిల్ జడ్జి మండల లీగల్ సర్వీసెస్ చైర్మన్ కె.సందీప్ వివరాలను తెలుపుతూ రాజి ద్వారా క్రిమినల్ కేసులు 34 సివిల్ తగాదాలు 01 నేరం ఒప్పుకోవడం ద్వారా 22 అలాగే ఎక్సైజ్ కేసులు 60 క్రిమినల్ కేసులు, ఎస్ టి సి కేసు లు 429 పరిష్కరించినట్లు తెలిపారు. అలాగే బ్యాంక్ తగాదాలు ఇచ్చోడ బోథ్ ఎస్బిఐ కి సంబంధించి 32 కేసులు పరిష్కరిస్తూ 46 లక్షల రూపాయలు రికవరీ జరిగినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ హెచ్ శ్రీధర్ , లోక్ అదాలత్ బెంచ్ మెంబెర్స్ ఆడేపు హరీష్ , శ్రీమతి గంగాసాగర్, న్యాయవాదులు అంగద్ కేంద్రే కోర్టు సిబ్బంది కక్షి దారులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ జిల్లా కలెక్టరేట్ ద్వారం మార్పు





జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 13, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా కలెక్టరేట్ ద్వారం మార్చారు. ఆదిలాబా ద్ లోని కలెక్టరేట్ భవనం ఏ సెక్షన్ గది గత 11న భారీ వ ర్షాల కారణంగా పాక్షికంగా కూలిపోయిన ఘటన అందరికీ తెలుసిందే. కలెక్టరేట్‌లో శిథి లాలు, కూలిపోయిన భాగం ప డి ఉన్నందున, ప్రజల ప్రాణాల కు, భద్రతకు ముప్పు కలిగించే ఎటువంటి సంఘటనలు జర గకుండా నిరోధించడానికి కలేక్ట రేట్ నుంచి అధికారులు ఈ హె చ్చరిక జారీ చేశారు. అధికారి క కార్యాక్రమాలకు అంటే సి పి ఓ కార్యాలయం, డిసిఓ కార్యా లయం, కలెక్టర్ సమావేశ మం దిరం, ఎస్ బి ఐ బ్యాంకు వైపు నుండి ట్రెజరీ కార్యాలయానికి ప్రవేశం కల్పిస్తూ ఏర్పాట్లు చేశారు. వెనుక వైపు నుండి అంటే ప్రక్కనే ఉన్న రాంప్ ద్వారా డిపిఆర్ ఓ కార్యాలయం, ఆధార్ కేంద్రానికి ప్రవేశం మాత్ర మే అను మతించబడుతుంది. అందువల్ల అధికారులు,ప్రజలు పోర్టికో/మెయిన్ డోర్ ద్వారా కలెక్టరేట్ కాంప్లెక్స్‌లోకి ప్రవేశిం చవద్దని అభ్యర్థించారు. తా త్కాలిక ప్రాతిపదికన, కలెక్టరే ట్ లోపలికి-బయటికి విభాగా లు డిపిఆర్ఓ కార్యాలయంలో పనిచేస్తాయి. ఈ విషయంలో అధికారులు, ప్రజలు ఈ సూచ నలను పాటించి జిల్లా యం త్రాంగానికి సహకరించాలని కోరారు.

## కేసీఆర్ వల్ల తెలంగాణ రాలేదు

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర సాధన ఘనత కేవలం కేసీఆర్‌కు మాత్రమే దక్కదని, రాష్ట్రం కోసం జరిగిన సుదీర్ఘ పోరాటంలో ఆయనది ఒక పాత్ర మాత్రమేనని ప్రొఫెసర్ కోదండరాం స్పష్టం చేశారు. కేసీఆర్ వల్లే రాష్ట్రం వచ్చిందనే వాదనను తాను అంగీకరించబోనని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో నిన్న నిర్వహించిన మహాధర్నాలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ ఉద్యమకారులు తీవ్ర భయాందోళనల మధ్య బతికారని, కనీసం నోరు విప్పి తమ సమస్యలు చెప్పుకోలేని దుస్థితి ఉండేదని కోదండరాం విమర్శించారు. ఉద్యమకారుల న్యాయమైన డిమాండ్లను ప్రస్తుత ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు. ఇందుకోసం ఉద్యమ సంఘాలన్నీ ఏకతాటిపైకి వచ్చి ఉమ్మడి కార్యాచరణతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. దీనిపై చర్చించేందుకు ఈ నెల 15న జన సమితి రాష్ట్ర కార్యాలయంలో ఉద్యమ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ, తెలంగాణ ఒక వ్యక్తి వల్లే వచ్చిందన్న ప్రచారాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. ఎందరో చేసిన త్యాగాలు, సమష్టి పోరాటాల ఫలితమే తెలంగాణ అని ఆయన స్పష్టం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం ఉద్యమకారుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. సౌత్‌ఇండియా పొలిటికల్ జేఏసీ చైర్మన్ గాలి వినోద్‌కుమార్ మాట్లాడుతూ బీఆర్ఎస్ నేతలు చేసిన భూకబ్జాలపై ప్రభుత్వం సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. మరో 500 మంది కళాకారులకు ఉద్యోగాలు కల్పించేందుకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధంగా ఉందని తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ వెన్నెల గద్దర్ వెల్లడించారు.

## సిరికొండ బిజెపి అధ్యక్షుడు అమోల్ నీ పరామర్శించిన ఎంపీ నగేష్





**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 13, (ప్రజా జ్యోతి)** సిరికొండ మండలం బిజెపి పా ర్టీ అధ్యక్షుడు బి.అమోల్ కి ఇ టీవల శస్త్రి చికిత్స జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ఆదిలాబాద్ పార్ల మెంట్ స భ్యులు గోడం నగేష్ శనివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ని సందర్శించి అమో ల్ ను పరామర్శించారు. అనం తరం రిమ్స్ డైరెక్టర్ డాక్టర్లతో సమావేశమై చర్చించారు. అ మోల్ కు మెరుగైన వైద్య చికి త్సలు అందించాలని రిమ్స్ డై రెక్టర్ ను ఆదేశించారు. ఈ సం ద ర్భంలో డాక్టర్ల తో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకు న్నారు. ఎంపీ తో పాటు బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాటి పెల్లి రాజు, పిఎసిఎస్ చైర్మన్ వెంకన్న, నాయకులు కృష్ణ కు మార్, చంద్రకాంత్, జి.వి. రమ ణ, విలాస్, వామన్ పటేల్, రా జేశ్వర్, స్వామి తదితరులు అ న్నారు.

# కలసి ఉంటే కలదు సుఖం,, రాజి మార్గమే ఉత్తమం

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ సి. హెచ్ రమేష్ బాబు




**జయశంకర్ భూపాలపల్లి :** రాజి మార్గాన్ని ఎంచుకొని వివాదాలు లేని జీవితాలను గడపాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ సి. హెచ్. రమేష్ బాబు అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణాల్లో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తిగారు మాట్లాడుతూ చిన్న చిన్న విషయాల్లో పంతాలకు పోయి గొడవలు పెట్టుకుంటే నష్టమే తప్ప లాభం ఉండదన్నారు. జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకొని రాజి పడి కేసుల్లో నుండి బయటపడాలని జడ్జి గారు తెలిపారు. సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఏ. నాగరాజ్ మాట్లాడుతూ క్షమా గుణాన్ని కలిగివుండడం గొప్ప విషయం అన్నారు. ప్రతిఒక్కరు సోదరభావంతో మెలగాలని వారు తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో పెద్ద ఎత్తున కేసులు పరిష్కారం అయ్యాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్. దిలీప్ కుమార్ నాయక్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల, అడిషనల్ ఎస్.పి. నరేష్ కుమార్, జిల్లావైద్య ఆరోగ్య శాఖ అధికారి మధుసూదన్, లేబర్ కమిషనర్ వినోద, గవర్నమెంట్ ప్లీడర్ బోట్ల సుధాకర్, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి. శ్రీనివాస చారి, ప్రధాన కార్యదర్శి వి. శ్రావణ్ రావు, బెంచి మెంబర్లు ఎం.డి. లతీఫ్, అబ్దుల్ కలాం, మంగళపల్లి రాజ్ కుమార్, రావుల రమేష్, కనపర్తి కవిత, మొయినుద్దీన్, సంధ్య, నాగవత్ తిరుమల, పోలీసు అధికారులు పి.కుమార్, ఏ.నరేష్ కుమార్, కర్ణాకర్ రావు, వెంకటేశ్వర్లు బ్యాంకు ప్రతినిధులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.'

# కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాల వల్లే ప్రజల అవస్థలు

ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 13, (ప్రజా జ్యోతి)** పదేళ్లు పరిపాలించిన బీ ఆర్ ఎస్ ప్రభుత్వం, ప్రస్తుతం రెండే ళ్లుగా పాలన సాగిస్తున్న కాంగ్రె స్ ప్రభుత్వాల పాపాల వల్లే ప్ర జలు ఈ అవస్థలు ఎదుర్కొం టున్నారని ఆదిలాబాద్ ఎమ్మె ల్యే పాయల్ శంకర్ ఆరోపించా రు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వ నాయకత్వాన్ని సమర్థించేలా వివిధ పార్టీలకు చెందిన పలు వురు నాయకులు బీజేపీ లో చేరుతున్నారని పేర్కొన్నారు. బేలా మండలంలోని మసాలా (కే), దుబ్బా గూడ గ్రామాలకు చెందిన పలువురు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నా యకులు ఎమ్మెల్యే సమక్షంలో బీజేపీ లో శనివారం ఏర్పా టు చేసిన కార్యక్రమంలో పార్టీ లో చేరిన వారికి ఎమ్మెల్యే కం డువాలను కప్పి ఆహ్వానించా రు. ఈ సందర్భంగా పాయల్ శంకర్ మాట్లాడుతూ గత ఎ మ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో బీజేపీ ని ఆశీర్వదించిన మాదిరిగానే రానున్న ఎన్నికల్లో సైతం బీజే పీ బలపరుస్తున్న అభ్యర్థులకు మద్దతు పలకాలని ప్రజలకు పి లుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభు త్వ తీరును చూస్తే గ్రామాల్లో క నీసం



బల్బులు పెట్టలేని దుస్థి తి నెలకొందన్నారు. అనేక స మస్యలతో ప్రజలు కొట్టు మి ట్లాడుతున్నారన్నారు. ఈ కా ర్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు అష్ట సుభాష్, పో తరాజు రమేష్, దినేష్, రాము, తదితరులు పాల్గొన్నారు.

# యూరియాపై అనవసరరా ద్ధాంతం

రైతులు విపక్షాల మాటలు న మ్మొద్దు

నెలకు సరిపడా యూరియా అందుబాటులో ఉంది

డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డి

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 13, (ప్రజా జ్యోతి)** యూరియా పై అనవసర రా ద్ధాంతం చేయొద్దని, రైతులు విపక్షాల మాటలు నమ్మి ఆం దోళన చెందొద్దని డీసీసీబీ చైర్మె న్ అడ్డి భోజారెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కం ది శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యా లయం ప్రజాసేవా భవన్ లో ఏ ర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడారు. ఆదిలాబాద్ జిల్లాలో యూరి యా ఏ మాత్రం కొరత లేదని, విపక్షాలు కావాలనే రాద్ధాంతం చేస్తూ రైతులను తప్పుదోవ ప ట్టించే ప్రయత్నం చేస్తున్నాయ ని మండిపడ్డారు. యూరియా కొరత ఒక్క తెలంగాణలోనే లేదని కేంద్ర ప్రభుత్వ అసమ ర్థత వల్ల దాదాపు 18 రాష్ట్రా ల్లో రైతులు యూరియా కోసం కష్టాలు పడాల్సి వస్తోందని ఆ యన అన్నారు. తాజాగా తె లంగాణకు 23 వేల మెట్రిక్ ట న్నుల యూరియా వచ్చింద న్నారు. ఎనిమిది రోజుల్లో మ రో 27వేల మెట్రిక్ టన్నులు వ స్తుందన్నారు. దీంతో రైతులు యూరియా కోసం తిప్పలు ప డే అవస్థ ఉండదన్నారు. కలెక్ట రేట్ భవనం కూలిన ఘటనను బీఆర్ఎస్ రాజకీయం చేయ డం విడ్డూరంగా ఉందన్నారు. అసలు రాష్ట్రాన్ని అప్పుల కు ప్పగా మార్చి అభివృద్ధిని పూర్తి గా నాశనం చేసిందే ఆ పార్టీ అన్నారు. కమీషన్ల కోసం బి ల్లులు ఆపడం వల్లే నూతన క లెక్టరేట్ పూర్తి కాలేదనడాన్ని ఆ యన తీవ్రంగా ఖండించారు. గుత్తేదారుకు 12 కోట్ల బిల్లుల చెల్లింపు పూర్తయిందన్నారు. భవనం కూలిన ఘటనపై మం త్రి జూపల్లి



సమీక్షలో ఆరా తీసి నూతన భవనం గురించి వాక బు చేశారని, ప్రతిపక్ష బీఆర్ ఎస్ పార్టీ నేతలు నోరు అదు పులో పెట్టుకుంటే బాగుంటుం దని హితవు పలికారు. అనేక సంక్షేమ పథకాలతో ప్రజా పాల న సాగిస్తున్న ప్రభుత్వం పై బీ ఆర్ఎస్, బీజేపీ కావాలనే బు రద జల్లే ప్రయత్నం చేస్తున్నా యన్నారు. ఇందిరమ్మ ఇళ్లను బీజేపీ తమవిగా చెప్పుకోవడం హాస్యాస్పదమన్నారు. కేవలం స్థానిక ఎన్నికలను దృష్టిలో పె ట్టుకునే కాంగ్రెస్ ప్రభుత్వం పై అనవసర విమర్శలు చేస్తున్నా రని, ప్రజలు అన్నీ గమనిస్తు న్నారని పేర్కొన్నారు. ఈ సమా వేశంలో సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్ రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ బాదం గం గన్న, మునిగెల నర్సింగ్, లోక ప్రవీణ్ రెడ్డి,ఎండి రఫీక్, ఎమ్ ఏ షకీల్, అశోక్, రామ్ రెడ్డి, డే రా కృష్ణారెడ్డి, దొగ్గలి రాజేశ్వర్, ఖిరాజ్ తదితరులు పాల్గొన్నా రు.

## రేణు హత్య కేసులో నిందితులు అరెస్ట్

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలోని స్వాన్ లేక్ గేటెడ్ కమ్యూనిటీలో రేణు అగర్వాల్‌ను హత్య చేసి పరారైన నిందితులు పోలీసులకు చిక్కారు. మూడు రోజుల గాలింపు తర్వాత వారిని జార్ఖండ్‌లో అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం. హత్య చేసిన తర్వాత స్కూటీపై వాళ్లు వెళ్లిన మార్గాలను సీసీ ఫుటేజ్ ద్వారా ట్రాక్ చేసిన పోలీసులు చివరకు విజయం సాధించారు. ఐదు బృందాలుగా గాలించిన పోలీసులు ఓ క్యాబ్ డ్రైవర్ ఇచ్చిన సమాచారంతో అరెస్టు చేశారు. మొత్తం ముగ్గుర్ని అదుపులోకి తీసుకున్నట్టు తెలుస్తోంది. కూకట్‌పల్లి స్వాన్ లేక్ గేటెడ్ కమ్యూనిటీలో ఉంటోంది రేణు అగర్వాల్ ఫ్యామిలీ. వారి వద్ద రోషన్ అనే వ్యక్తి చాలా కాలంగా పని చేస్తున్నాడు. అతను ఈ మధ్య కాలంలోనే హర్ష అనేవ్యక్తిని పని పెట్టాడు. వంట పని కోసం అతన్ని తీసుకొచ్చాడు. అగర్వాల్ ఫ్యామిలీ ఫతేనగర్‌లో స్టీలు దుకాణం నిర్వహిస్తోంది. దుకాణానికి రేణు కుమారుడు, భర్త వెళ్లిపోయిన తర్వాత హర్ష, రోషన్ ఇద్దరు దారుణానికి ఒడిగట్టారు. డబ్బుల కోసం రేణును తాళ్లతో కట్టి, చిత్రవధ చేసి చంపేసిన నిందితులు ఇద్దరూ ఆ ఇంట్లోనే స్నానం చేసి బట్టలు మార్చొని ఆమె స్కూటీ తీసుకొని వెళ్లిపోయారు. రైల్వే స్టేషన్, బస్‌స్టాండ్‌కు వెళ్లే పోలీసులకు చిక్కుతామని గ్రహించి క్యాబ్ బుక్ చేసుకొని జార్ఖండ్ వెళ్లిపోయారు. వారి కదలికలను ట్రాక్ చేసిన పోలీసులు క్యాబ్‌లో వెళ్లినట్టు గుర్తించారు. వెంటనే క్యాబ్ డ్రైవర్‌ను పట్టుకొని ప్రశ్నిస్తే వారంతా జార్ఖండ్ వెళ్లినట్టు చెప్పాడు. వెంటనే పోలీసులు విమానంలో జార్ఖండ్ వెళ్లారు. వారిని అదుపులోకి తీసుకున్నారు. రేణును హత్య చేసిన నిందితులతోపాటు వారికి సహకరించిన మరో వ్యక్తిని కూడా అదుపులో తీసుకున్నట్టు తెలుస్తోంది. ఆ వ్యక్తి నిత్యం ఫోన్‌లో టచ్‌లో ఉంటూ ఎప్పుడు ఏం చేయాలో చెప్పినట్టు తెలుస్తోంది.డబ్బులు, నగదు కోసమే రేణను హత్య చేసినట్టు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు.

## గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి

ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 13, (ప్రజా జ్యోతి)** ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో గ్రా మాల్లో మౌలిక వసతుల కల్ప నకు కృషి చేస్తామని ఆదిలా బాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఇటీవల ఆదిలాబా ద్ నియోజకవర్గానికి ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు మంజూరు చేయ డంలో కృషిచేసిన ఎమ్మెల్యే ను వివిధ గ్రామాలకు చెందిన ప్రజ లు కలిసి సన్మానిస్తున్నారు. ఇందులో భాగంగానే శనివారం జైనథ్ మండలానికి చెందిన ప లువురు బీజేపీ నాయకులు, గ్రామస్తులు ఎమ్మెల్యేను కలిసి శాలువతో సత్కరించారు.

## ప్రజల బతుకులు మారలే

-ఇంకెన్నాళ్లు ఈ పోరాటాలు

-బతుకు కోసం ఆరాటాలు

-నేటికీ ఇంకాను భూ పోరాటాలు

-మనగడ కోసం ఉద్యమాలే తప్ప ఉపాధి కరువు

-బోథ్ సిపిఐ




**బోథ్, సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి)** బోథ్ మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా సిపిఐ నాయకుడు బారే భాగీరథ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి ఎల్ నరేష్ మాట్లాడుతూ భూమికోసం ఇంకా ఉద్యమాలు కొనసాగుతూనే ఉన్నవి ఇంకా ఇప్పటికి కూడా ఉపాధి కోసం వలస వెళ్లాల్సిందే ప్రభుత్వాలు మారుతున్నాయి, కానీ ప్రజలు ఇంకా ఉపాధి కోసం బుక్కెడు బువ్వ కోసం ఇంకా పోరాటం చేస్తూనే ఉన్నారు ప్రజల పక్షాన సిపిఐ పార్టీ ఎప్పుడు పోరాడుతూనే ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం అమరులను స్మరించుకుంటూ వారికి పూలమాలలు అర్పించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమములో సిపిఐ సీనియర్ నాయకులు గోవర్ధన్. మండల్ కార్యదర్శి ఎన్ నరేష్. భోజనం. దాస్ గోదావరి మున్సిఫ్. ముక్రమ్. కవిత. గంగామణి. లక్ష్మి. బీడీ టేకదారులు రాము. సంతోష్. నవీన్. రాము పాల్గొన్నారు

## డ్వాక్రా సంఘాలకు గుడ్ న్యూస్

**హైదరాబాద్ :** తెలంగాణలో డ్వాక్రా సంఘాలకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఒక్కో సంఘానికి నగదుతోపాటు చీరలు పంపిణీ చేయనుంది. ఇప్పటికే నగదు విడుదల కాగా, ఇప్పుడు చీరల పంపిణీ త్వరలోనే స్టార్ట్ కానుంది. తెలంగాణలో డ్వాక్రా సంఘాలకు రివాల్వింగ్ ఫండ్ నిధులును ప్రభుత్వం విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 4,079 సంఘాలకు ఈ నిధులు అందబోతున్నాయి.